# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 131 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శనివారం - 24 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## కమలా హారిస్ అధ్యక్షురాలైతే మూడో ప్రపంచ యుద్ధం వస్తుంది

**కమలా హారిస్ పై మరోసారి ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు**

**కమల ర్యాడికల్ భావాలు కలిగిన వ్యక్తి అని విమర్శ**



అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు, డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కు మిగతా..2లో

## పార్టీ జెండాను ఆవిష్కరించిన స్టార్ హీరో విజయ్

**తమిళగ వెట్రి కళగం పేరుతో పార్టీని స్థాపించిన విజయ్**

**చెన్నైలో పార్టీ జెండాను ఆవిష్కరించిన విజయ్**



తమిళ సినీ పరిశ్రమలో అగ్ర హీరోగా కొనసాగుతున్న విజయ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. తమిళగ వెట్రి కళగం పేరుతో ఆయన రాజకీయ పార్టీని స్థాపించారు. మిగతా..2లో

## కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో సుప్రీంకు సీబీఐ సంచలన రిపోర్ట్

**కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది.**



ఢిల్లీ: కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. ఆందోళన చేస్తున్న వైద్యులను విధులకు హాజరుకావాలని సీజేఐ ఆదేశాలు జారీ చేశారు. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్యుల సంఘాలు తెలిపాయి.

## అందుకు నన్ను కేంద్రమంత్రి పదవి నుంచి తొలగించినా సంతోషిస్తా



- సినిమా తన అభిరుచి అని, అందుకోసం తన పదవి పోయినా పట్టించుకోనని ప్రముఖ నటుడు,కేంద్రమంత్రి సురేశ్ గోపి అన్నారు.
- తన సినిమా షూటింగ్ ప్రారంభించేందుకు ఇప్పటికే అనుమతి అడిగానని తెలిపారు.

తిరువనంతపురం: సినిమా తన అభిరుచి అని, అందుకోసం తన పదవి పోయినా పట్టించుకోనని ప్రముఖ నటుడు, కేంద్రమంత్రి సురేశ్ గోపి అన్నారు. తన సినిమా షూటింగ్ ప్రారంభించేందుకు ఇప్పటికే అనుమతి అడిగానని తెలిపారు.కేంద్ర సహాయమంత్రి హోదాలో సురేశ్ గోపి పెట్రోలియం, సహజ వాయువు, పర్యటక శాఖల బాధ్యతలు చూస్తున్నారు. ఒకవైపు ఆ పదవిలో ఉంటూనే.. సినిమాల్లో నటించేందుకు కేంద్ర హోంమంత్రి మిగతా..2లో

## జగన్ పాపమే కార్మికుల పాలిట శాపం

**అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ప్రమాదం**

**17 మంది మృతి, 60 మందికి తీవ్ర గాయాలు**

**ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా గత వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ విమర్శ**

**ఫార్మా కంపెనీ బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ**

**అచ్యుతాపురం ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**







అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో సంభవించిన ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. ఈ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. అయితే, ప్రమాదానికి కారణం గత ప్రభుత్వమేనని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా టీడీపీ ఆరోపించింది.ప్రభుత్వం చేయాల్సిన సేఫ్టీ ఆడిట్‌ను థర్డ్ పార్టీ ఏజెన్సీతో చేయిస్తానని గతంలో జగన్ చెప్పారని, అది కూడా సరిగ్గా చేయించకపోవడం వల్లే ఇప్పుడీ ప్రమాదాలు జరుగుతున్నాయని టీడీపీ పేర్కొంది. సేఫ్టీ లొసుగులు ఉన్న కంపెనీలను బెదిరించి డబ్బులు దండుకున్నారు. అందుకే ఎల్జీ పాలిమర్స్ ఘటన తర్వాత వైసీపీ హయాంలో వరుసగా 15 ప్రమాదాలు జరిగాయని ట్వీట్ చేసింది.ఈ ట్వీట్ కు ఎసెన్షియా ఫార్మా కంపెనీలోని ప్రమాదం తాలూకు దృశ్యాలతో ఒక ఫొటోను జత చేసింది. దానిపై 'జగన్ పాపమే కార్మికుల పాలిట శాపం' అనే లైన్‌ను టీడీపీ హైలైట్ చేసింది. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను పరామర్శించారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి గాయాపడిన కొందరు కార్మికలకు విశాఖ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.ఈ మేరకు సీఎం చంద్రబాబు అక్కడికి వెళ్లారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మిగతా..2లో

## ఒక మాజీ ఎమ్మెల్యే తన సొంత ఇంటికి వెళ్లే పరిస్థితులు లేవు

**చాలారోజుల తర్వాత సొంత నియోజకవర్గానికి తిరిగొచ్చిన పెద్దారెడ్డి**

**తాడిపత్రిలో వైసీపీ, టీడీపీ మధ్య ఘర్షణలు... ఉద్రిక్తత**

**ఎస్పీకి సమాచారం ఇచ్చి వెళ్లినా టీడీపీ మూకలు అడ్డుకున్నాయన్న జగన్**



అనంతపురం జిల్లా తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అడుగుపెట్టగానే ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, జరిగిన ఘర్షణలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఒక మాజీ ఎమ్మెల్యే తన సొంత ఇంటికి వెళ్లే పరిస్థితులు రాష్ట్రంలో లేవని విమర్శించారు. తాడిపత్రిలో జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. ఎస్పీకి సమాచారం ఇచ్చి వెళ్లినా టీడీపీ మూకలు అడ్డుకున్నాయని జగన్ ఆరోపించారు. తాడిపత్రిలో వైసీపీ నాయకుడి ఇంటిని తగలబెట్టారని, వాహనాలను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కింది స్థాయిలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే... నేరం చేయాలంటేనే భయపడాలంటూ పైన ఉన్న చంద్రబాబు కబుర్లు చెబుతున్నారని... ఇంతకన్నా సిగ్గులేనితనం ఏముంటుందని జగన్ ధ్వజమెత్తారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోద్భలంతోనే దాడుల పర్వం కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా..2లో

## ఎసెన్షియా కంపెనీ దుర్ఘటన అత్యంత బాధాకరం



**అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా కంపెనీ దుర్ఘటన అత్యంత బాధాకరమని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.**

అమరావతి,: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా కంపెనీ దుర్ఘటన అత్యంత బాధాకరమని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో 17మంది దుర్మరణం చెందడం తీవ్రంగా కలచివేస్తోందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం నుండి మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు మిగతా..2లో

## అదానీని కాపాడేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారు

**అదానీని కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.**



విజయవాడ: అదానీని కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. గురువారం నాడు విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిగతా..2లో

## అచ్యుతాపురం ఘటన బాధాకరం

**అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్‌లోని ఫార్మాలో జరిగిన ఘటన బాధాకరమని వైసీపీ నేత బొత్స సత్యానారాయణ అన్నారు.**



విశాఖపట్నం, అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్‌లోని ఫార్మాలో జరిగిన ఘటన బాధాకరమని వైసీపీ నేత బొత్స సత్యానారాయణ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బాధితుల ఆవేదన వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వ తీరు బాధ్యతా రాహిత్యంగా ఉందని విమర్శించారు. రేపు (శుక్రవారం) మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్ (%ూ=జూ జష్ట్రఅవట్ూ ఝుస్త్రుఅ%) బాధిత కుటుంబాలను కలుస్తారని తెలిపారు. కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. 24 గంటలు అయినా జిల్లా ప్రజా ప్రతినిధులు కనిపించటం లేదన్నారు. మృతుల కుటుంబాలను ఓదార్చాల్సిన బాధ్యత సీఎంకు లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. పరిహారం చెక్కులు ఇచ్చిన తర్వాతే డెడ్ బాడీస్ తరలించాలన్నారు. గతంలో మిగతా..2లో

## రేవంత్ ఇచ్చిన హామీలు కొండంత.. అమలు చేస్తున్నవి రవ్వంత




**ఇవాళ అధికార కాంగ్రెస్ పార్టీ, విపక్ష బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా ధర్నాలు చేస్తున్నాయి.**

సిద్దిపేట: ఇవాళ అధికార కాంగ్రెస్ పార్టీ, విపక్ష బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా ధర్నాలు చేస్తున్నాయి. ఆదాని అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ ధర్నాలకు దిగితే.. రైతుల రుణమాఫీ విషయమై బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోంది. రైతులకు షరతులు లేకుండా పంట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూల్మిట్ట మిగతా..2లో

## కాంగ్రెస్ నేతలు స్ప్లిట్ పర్సనాలిటీ వ్యాధితో బాధపడుతున్నారా?

అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే ద్వంద్వ నీతి కూడా ఆత్మహత్య చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.



హైదరాబాద్: అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే ద్వంద్వ నీతి కూడా ఆత్మహత్య చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓ వైపు ఢిల్లీ కాంగ్రెస్ ఏమో అదానీ సంస్థలు మోదీ జేబు సంస్థలంటూ ఆరోపణలు చేస్తుంటే.. మరోవైపు తెలంగాణ లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అదానీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఇవ్వాళ అదే రేవంత్ రెడ్డి సహా మంత్రులు అదానీ సంస్థకు వ్యతిరేకంగా ఆందోళన చేయనున్నారు. మిగతా..2లో

## సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదు

**అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో ప్రమాదం బాధాకరమన్న పవన్**

**సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్టుగా తెలుస్తోందని వ్యాఖ్య**

**ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్న పవన్**

**భద్రతా చర్యల్లో నిర్లక్ష్యం.. ఎసెన్షియా ఫార్మా ప్రమాదంపై పవన్ తీవ్ర ఆగ్రహం**

**దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన రెండో రాష్ట్రం ఏపీ**



భద్రతా చర్యల్లో నిర్లక్ష్యం వల్లే ఎసెన్సియా ఫార్మాలో ప్రమాదం జరిగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన దుర్ఘటనపై ఆయన స్పందించారు.ఫార్మా కంపెనీ యాజమాన్యంలో బాధ్యతారాహిత్యం కనిపిస్తోందన్నారు. "యాజమాన్యంలో విభేదాలున్నాయనే సమాచారం ఉంది. కాలుష్య నివారణకు కంపెనీలు ముందుకు వచ్చి తనిఖీలు చేయించుకోవాలి. కంపెనీలకు, కార్మికులకు భద్రత ఇవ్వాల్సిన బాధ్యత మాపై ఉంది. నెలాఖరులోపు విశాఖ వెళ్తా. మిగతా..2లో

## కమలా హారిస్ అధ్యక్షురాలైతే మూడో ప్రపంచ యుద్ధం వస్తుంది

మొదటి పేజీ తరువాయి

మధ్య విమర్శల తూటాలు పేలుతున్నాయి. తాజాగా నార్త్ కరోలినాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ట్రంప్ ప్రసంగిస్తూ కమలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్ గెలిస్తే మూడో ప్రపంచ యుద్ధం రావడం ఖాయమని ఆయన చెప్పారు. మీరు జీవితకాలం పొదుపు చేసుకున్న డబ్బు మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని అన్నారు. ర్యాడికల్ భావాలు కలిగిన వ్యక్తి కమల అని... ఆమె గెలిస్తే అమెరికాలో మిలియన్ల ఉద్యోగాలు రాత్రికిరాత్రే ఊడిపోతాయని చెప్పారు. తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెరికాను చిన్నచూపు చూడనివ్వలేదని అన్నారు. ఈ విషయం ఇతర దేశాధినేతలకు కూడా తెలుసని చెప్పారు.

## పార్టీ జెండాను ఆవిష్కరించిన స్టార్ హీరో విజయ్

మొదటి పేజీ తరువాయి

తాజాగా పార్టీకి చెందిన జెండాను ఆయన ఆవిష్కరించారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను విజయ్ ఎగురవేశారు. ఎరుపు, పసుపు రంగుల్లో జెండా ఉంది. జెండా మధ్యలో సూర్యకిరణాలు, పక్కనే రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. మరోవైపు, పార్టీ జెండాతో పాటు పార్టీ గీతాన్ని కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ తల్లిదండ్రులతో పాటు అభిమానులు, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ స్టార్ హీరో విజయ్ 'తమిళగ వెట్రి కజగం' అనే పేరుతో కొత్త పార్టీని పెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు.చెన్నైలో తన పార్టీ కార్యాలయంలో విజయ్ జెండాను ఎగురవేశారు. మెరూన్, పసుపు రెండు కలర్స్‌లో ఉన్న జెండాలో రెండు వైపులా ఏనుగులు, మధ్యలో వాగాయ్ పుష్పం ఉంది.

## కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో సుప్రీంకు సీబీఐ సంచలన రిపోర్ట్

మొదటి పేజీ తరువాయి

విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని ట్రైనీ డాక్టర్లు సుప్రీంకోర్టుకు వెల్లడించారు. మొదట విధులకు హాజరుకావాలని సీజేఐ సూచించారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లో రెసిడెంట్ డాక్టర్లను కూడా చేర్చాలని ట్రైనీ డాక్టర్లు పేర్కొన్నారు. రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను ఎన్‌టీఎఫ్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందని న్యాయవాదులు వెల్లడించారు. కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో సుప్రీంకోర్టుకు సీబీఐ సంచలన రిపోర్ట్‌ను వెలువరించింది.రేప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని సీబీఐ తన రిపోర్టులో పేర్కొంది. తల్లిదండ్రులను సైతం తప్పుదారి పట్టించారని తెలిపింది. శవ దహనం తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సీబీఐ పేర్కొంది. ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని వెల్లడించింది. కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై సీబీఐ స్టేటస్‌కో రిపోర్టును కోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందించారు. సీజేఐ డివై చంద్ర చూడ్ ధర్మాసనం సీబీఐ రిపోర్టును పరిశీలించింది. లోకల్ పోలీసుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు సీబీఐ సేకరించిన ఆధారాలను కోర్టుకు సొలిసిటర్ జనరల్ అందించారు.సీబీఐ అందజేసిన సీల్డ్ కవర్ స్టేటస్ రిపోర్ట్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీలించింది. ఘటన జరిగిన 5వ రోజు దర్యాప్తు రిపోర్టు తమ చేతికి అందిందని కోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. అప్పటికే చాలా వరకూ మార్చేశారని వెల్లడించారు. అయితే ప్రతి ఒక్కటీ వీడియోగ్రఫీ జరిగిందని బెంగాల్ ప్రభుత్వం తరుఫున కపిల్ సిబల్ తెలిపారు. మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సొలిసిటర్ జనరల్ తెలిపారు. సీనియర్ డాక్టర్లు, సహచరులు ఒత్తిడి చేయడంతోనే వీడియోగ్రఫీ చేశారన్నారు. అంటే అక్కడ కవర్-అప్ ఏదో జరుగుతుందని వారంతా భావించారని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు.

### అందుకు నన్ను కేంద్రమంత్రి పదవి నుంచి

## తొలగించినా సంతోషిస్తా

మొదటి పేజీ తరువాయి

అమిత్ షా అనుమతి కోరారు. ఎన్ని సినిమాల్లో నటించాలని అనుకుంటున్నారని అప్పుడు అమిత్ షా అడిగినట్లు చెప్పారు. "నేను 22 సినిమాలు అని చెప్పా. ఆ మాట వినగానే నేను ఇచ్చిన అభ్యర్థన లేఖను పక్కనపెట్టారు. అయితే అనుమతి ఇస్తామని మాత్రం చెప్పారు. సెప్టెంబర్ 6 నుంచి ఒట్టకొంబన్ చిత్రం షూటింగ్‌లో పాల్గొంటాను" అని ఈ మలయాళ నటుడు వెల్లడించారు. కేరళ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.షూటింగ్‌లో పాల్గొంటున్న సమయంలో కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వహించేందుకు మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులను వెంట ఉంచుకుంటానని చెప్పారు. "ఇలా నా పనులు చేసుకోవాలనుకుంటున్నా. మంత్రి పదవిలో ఉండి షూటింగ్‌లో పాల్గొన్నందుకు నన్ను తొలగిస్తే.. బతికిపోయా అనుకుంటా. నేనెప్పుడు మంత్రిని కావాలని అనుకోలేదు. ఇప్పటికీ ఆ ఆశ ఏమీ లేదు. పార్టీ పెద్దల ఆదేశాలు అనుసరించానంతే. నా కోసం కాకుండా నన్ను గెలిపించిన త్రిశ్శూరు ప్రజల కోసం ఈ పదవి ఇస్తున్నట్లు వారు చెప్పారు. నేను అంగీకరించాను. అయితే నా అభిరుచికి దూరంగా ఉండమంటే మాత్రం నేను బతకలేను" అని అన్నారు.

### రేవంత్ ఇచ్చిన హామీలు కొండంత..

## అమలు చేస్తున్నవి రవ్వంత

మొదటి పేజీ తరువాయి

మండలాల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలను గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులే నమ్మని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు 2లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పలు సభల్లో హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేసీఆర్ 1లక్ష రూపాయలే రుణమాఫీ చేస్తే.. 18వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే 18వేల కోట్లు ఖర్చు కూడా కాలేదని పల్లా రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు కొండంత అని.. అమలు చేస్తున్నవి రవ్వంత అని ఎద్దేవా చేశారు.. పూటకో మాట చెబుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. నేటికీ హరీష్ రాజీనామాపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని... దేవుళ్ళ సాక్షిగా ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. మొదట రుణమాఫీకి 48వేల కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి.. మరోసారి 31వేల కోట్లు చేస్తున్నాం అని చెప్పి.. 17వేల కోట్ల రుణమాఫీ చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నారని పల్లా రాజేశ్వర రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు పక్కనబెట్టి తిట్ల పురాణం అందుకున్నారని విమర్శించారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో జరిపిన మీటింగులో 17వేల కోట్లు బ్యాంకులకు పంపిస్తే కేవలం 7500 కోట్లు రుణమాఫీ చేసినం అని చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసేందుకు అడ్డురాని ఆంక్షలు సన్నకారు రైతులకు రుణమాఫీ చేసేందుకు అడ్డు వస్తున్నాయా? అని నిలదీశారు.

## జగన్ పాపమే కార్మికుల పాలిట శాపం

మొదటి పేజీ తరువాయి

ఎవరికి ఏం కాదని, ధైర్యంగా ఉండాలని బాధితులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. వారికి అందిస్తున్న వైద్య చికిత్సపైనా ఆరా తీశారు.బాధితులు పూర్తిగా రికవరీ అయ్యే వరకూ చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. తమ వారికి ఎలాంటి ప్రమాదం జరగదని, త్వరలోనే కోలుకుంటారని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటానని బాధిత కుటుంబాలకు చంద్రబాబు హామీ ఇచ్చారు.అచ్యుతాపురం సెజ్ ప్రమాద బాధితులను ఏపీ సీఎం చంద్రబాబు పరామర్శించారు. విశాఖపట్నం నుంచి నేరుగా మెడికవర్ ఆస్పత్రికి వెళ్లారు.అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులతోనూ మాట్లాడి త్వరగా కోలుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కాగా అనకాపల్లిలోని ఎసైన్షియా ఫార్మా కంపెనీలో బుధవారం జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనలో 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అచ్యుతాపురం సెజ్ ప్రమాద బాధితులను ఏపీ సీఎం చంద్రబాబు పరామర్శించారు. విశాఖపట్నం చేరుకున్న ఆయన.. నేరుగా మెడికవర్ ఆస్పత్రికి వెళ్లారు.అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులతోనూ మాట్లాడి త్వరగా కోలుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భయపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం బాధితుల కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఆ తర్వాత ఆస్పత్రి వెలుపల సీఎం మీడియాతో మాట్లాడారు.

### తీవ్ర గాయాలైన వారికి రూ.50లక్షల పరిహారం

"ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసింది. ఈ ప్రమాదంలో 17 మంది మరణించగా.. 36 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో 10 మంది తీవ్రంగా, 26 మంది స్వల్పంగా గాయపడ్డారు. ఎంత ఖర్చు అయినా బాధితులందరికీ ఉత్తమ వైద్య సేవలందిస్తాం. అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ కూడా చేయిస్తాం. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందజేస్తాం. తీవ్ర గాయాలపాలైన వారికి రూ.50లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25లక్షల చొప్పున పరిహారం ఇస్తాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయి. దాని పర్యవసానమే ఈ ప్రమాదం" అని సీఎం అన్నారు.అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న కొంత మంది క్షతగాత్రులు, వారి కుటుంబాలను చంద్రబాబు పరామర్శించారు.ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని బాధితులకు హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన తీరుపై క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకూ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రిలో కొనసాగుతున్న చికిత్సలపై ఆరా తీశారు. విశాఖ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, బాధిత కుటుంబాలకు ఆయన భరోసా ఇచ్చారు. భాసటగా ఉంటామని? చంద్రబాబు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని

## ఒక మాజీ ఎమ్మెల్యే తన సొంత ఇంటికి వెళ్లే పరిస్థితులు లేవు

మొదటి పేజీ తరువాయి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ విభాగంతో జరిగిన సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "న్యాయం ధర్మం అందరికీ ఒకటే అని ఆరోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మనం చెప్పాం. కానీ ఇవాళ ప్రభుత్వం ఏం చెప్తుందో చూడండి. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయింది. రెడ్ బుక్‌లో పేర్లు పెట్టుకున్నారు. మంచికోసం కాకుండా.. ఎవరిని తొక్కాలి, ఎవరిపైకేసులు పెట్టాలి, ఎవరి ఆస్తులను ధ్వంసం చేయాలని అందులో రాసుకున్నారు. అరాచకాలు చేస్తున్నారు, విధ్వంసాలు చేస్తున్నారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్ బుక్ తెరవడం మొదలుపెట్టారు. నియోజకవర్గాలు, మండలాలు, గ్రామస్థాయిల్లో రెడ్‌బుక్‌ల పేరిట విధ్వంసాలు చేస్తున్నారు.న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. బాధితులపైనే ఎదురు కేసులు పెడుతున్నారు. వ్యవస్థలన్నీ దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి. గోబెల్స్ ప్రచారం చేసే మాధ్యమాలు మనదగ్గర లేవు. పెద్దిరెడ్డి మీద ఎలాంటి దారుణాలు చేస్తున్నారో మనం చూస్తున్నాం. కార్యాలయంలో పేపర్లు కాలిపోతే%% నేరుగా పెద్దిరెడ్డికి లింకు పెడుతున్నారు. ఒక కార్యాలయంలో పేపర్లు కాలిపోతే.. వాటికి సంబంధించిన పేపర్లు ఎమ్మార్వో, ఆర్డీఓ, కలెక్టర్, హెచ్‌డీఓ కార్యాలయాల్లో ఉంటాయి. డిజిటల్ రూపంలో అన్ని పత్రాలు ఉంటాయి. టీడీపీ వాళ్లే చేసి.. దొంగకేసులు పెట్టే ప్రయత్నంచేస్తున్నారు.లా అండ్ ఆర్డర్‌మీద ఎవరికీ బాధ్యత లేకుండా పోయింది. ఎదుటి వాడు మనవాడు కాదనుకుంటే.. ఏదైనా చేయొచ్చని సంకేతాలు ఇస్తున్నారు. ఇలాంటి వాటికి ముఖ్యమంత్రి లాంటి వ్యక్తులు అభయం హస్తం ఇస్తున్నారు. నేరం చేయాలంటే భయపడాలంటూ చంద్రబాబు నిన్న అన్నారు. కానీ తాడిపత్రిలో పోటీచేసిన పెద్దారెడ్డిని అడుగుపెట్టనీయకుండా టీడీపీ మూకలన్నీ దాడులు చేశారు. మురళి అనే కార్యకర్తమీద దాడులు చేశారు.. ఆ ఇంటిని తగలబెట్టారు. ఓవైపు చంద్రబాబు ప్రకటనలు చేస్తున్నారు.. మరోవైపు దాడులు చేస్తున్నారు. పద్ధతి ప్రకారం భయాందోళనలు ప్రజల్లో సృష్టిస్తున్నారు. తన మీడియాను వాడుకుని తిరిగి రివర్స్ కథనాలు రాయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో న్యాయవాదుల పాత్ర కీలకం. కోర్టులు న్యాయం చేయాలన్నా.. చొరవ అనేది ముఖ్యం. కేసులు పెట్టిన దగ్గరనుంచి వాదనలు వినిపించి బాధితుల తరఫున నిలవాల్సింది మీరే. లేకపోతే.. మన వాళ్లకు న్యాయం దక్కదు. న్యాయవాదులుగా మీరు నిర్వహించే పాత్ర చాలా కీలకం. అందరం ఒక్కతాటిపైకి వద్దాం. అందరం కలిసి గట్టిగా యుద్ధం చేయాలి. అప్పుడే అన్యాయాల్ని ఎదుర్కోగలం. పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలి. ప్రతి నియోజకవర్గంలోనూ దారుణాలు, అరాచకాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో లీగల్‌సెల్స్ బలంగా ఉండాలి. ఏ ప్రభుత్వం చేయని విధంగా వైయస్సార్‌సీపీ న్యాయవాదులకు మేలు చేసింది. మనం మాత్రమే రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేశాం. కొత్తగా వృత్తిలోకి వచ్చే న్యాయవాదులకు మూడేళ్లపాటు ప్రతి ఆరునెలలకోసారి రూ.30 వేలు చొప్పున ఇచ్చాం. న్యాయవాదులకు తోడుగా ఉంటే.. పేదవాళ్లకు అండగా ఉంటారని మన ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేసింది. లీగల్‌సెల్‌ను మరింత విస్తృతపరచాలి. అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలి. వైయస్సార్ కాంగ్రెస్

## కాంగ్రెస్ నేతలు స్ప్లిట్ పర్సనాలిటీ వ్యాధితో బాధపడుతున్నారా?

మొదటి పేజీ తరువాయి

దీంతో కాంగ్రెస్ నేతలు ఏమైనా స్ప్లిట్ పర్సనాలిటీ వ్యాధితో బాధపడుతున్నారా అని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని రెడ్ కార్పెట్ వేసి మరీ అదానీని ఆహ్వానించిన రేవంత్ రెడ్డి నేడు నిరసన తెలపనుండటం ఈ ఏడాదిలోనే అతి పెద్ద జోక్ అని కేటీఆర్ అన్నారు. అదానీకి సంస్థలకు ప్రోత్సాహకాలు ఇచ్చి ఇప్పుడు అదే అదానీ మోసగాడని ఆరోపిస్తున్నారంటే కాంగ్రెస్‌ను ఏమనాలని ప్రశ్నించారు. ఇలాంటి డ్రామాలతో దేశాన్ని మోసం చేయగలమని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారా అన్నారు. గల్లీలో దోస్తీ.. ఢిల్లీలో కుస్తీ. ఇదీ కాంగ్రెస్ నీతి. దీనిపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పగలరా అంటూ కేటీఆర్ నిలదీశారు.సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్-అదానీ సంస్థలు కుమ్మక్కైనట్లు హిండెన్ బర్గ్ అనే అమెరికా సంస్థ చేసిన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీని ఆధారంగా ఈ వ్యవహారంపై జేపీసీ విచారణ చేయాలంటూ కాంగ్రెస్ నేడు దేశ వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చింది. దీనిపై ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు.రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పేరిట రైతులను పచ్చి దగా చేస్తోందని, రైతులందరికీ రుణమాఫీ జరిగేంత వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. కేవలం పావు శాతం రుణమాఫీతో వంద శాతం రైతులను మోసం చేశారని.. ఈ అంశంపై సీఎం, మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కోరుతున్న రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం ఏమిటని నిలదీశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి బజారు భాష మాట్లాడుతున్నారని, ఆయన పన్నిన వలలో తాము చిక్కుకునే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసేలా ప్రభుత్వం మెడలు వంచేందుకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'రైతు ధర్నా' కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. బుధవారం బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

### రైతులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు..

"సీఎం రవ్వంత రుణమాఫీ చేసి కొండంత డబ్బా కొట్టుకుంటున్నారు. అసలు రైతులకు ఎంత మేర రుణం మాఫీ అయిందో కూడా సీఎం, మంత్రులకు తెలియనట్టుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.7,500 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలో జమయ్యాయని చెప్తున్నారు. నిజంగా వంద శాతం రుణమాఫీ అయి ఉంటే రైతులు ఎందుకు ఆందోళనలు చేస్తున్నారో సీఎం చెప్పాలి.." అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులు స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ ఆందోళన చేస్తూ, బ్యాంకులను ముట్టడిస్తున్నారని.. రైతు రుణమాఫీ కోరుతున్న రైతులపై ఆదిలాబాద్ జిల్లా తలమడుగు, బజార్‌హత్నూర్‌లలో ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తోందని మండిపడ్డారు. కేసులను ఉపసంహరించుకోని పక్షంలో రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి జైల్‌భరోకు పిలుపునిస్తామని చెప్పారు. లక్షలాది మంది రైతులను మోసం చేసిన ప్రభుత్వంపై చీటింగ్ కేసు నమోదు చేయాలన్నారు.

### బజారు భాషకు వ్యతిరేకంగా పాలాభిషేకాలు

"తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడారు. ఆ బజారు భాషకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి రైతు ధర్నాను ప్రారంభించాలి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సీఎం నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గి మండలంలో ఐదు బ్యాంకుల్లో కలిపి 20,239 రైతు ఖాతాలుంటే.. కేవలం 8,527 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. రుణమాఫీకి ఎన్నో కుంటిసాకులు చెబుతూ ఆంక్షలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుబంధుకు ఇంకెన్ని ఆంక్షలు పెడుతుందోననే అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. ఈ రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టకుండాం వెంటాడుతాం, వేటాడుతామని చెప్పారు.

### రేవంత్ ఫామ్‌హౌజ్‌ను కూల్చివేయాలి

### హైడ్రా పేరిట హైడ్రామా ఆపండి..

"జన్వాడలో నాకు ఎలాంటి ఫామ్‌హౌజ్ లేదు.. ఓ మిత్రుడి ఫామ్‌ను లీజుకు తీసుకున్నా. ఒకవేళ ఆ ఫామ్‌హౌస్ నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చేయండి. ప్రభుత్వానికి దమ్ముంటే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి, మహేందర్‌రెడ్డి, వివేక్ వంటి కాంగ్రెస్ నాయకుల రాజభవనాలు కూడా కూల్చేయాలి. ఇప్పటికైనా హైడ్రా పేరుతో చేస్తున్న హైడ్రామా ఆపాలి.." అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే అన్ని అక్రమ నిర్మాణాలను ఒకేరోజు కూల్చాలని.. రేవంత్‌రెడ్డి ఆధీనంలోని అక్రమ నిర్మాణాలను కూడా కూల్చి అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు.

## సంతాపం తెలిపి,పరిహారం ఇస్తే సరిపోదు

కాలుష్యం, పరిశ్రమల సేఫ్టీ ఆడిట్‌పై ఫోకస్ పెడతా. విశాఖలో కాలుష్యం, ప్రమాదాలపై కార్యచరణ ప్రకటిస్తాం.. మూడు నెలల్లో అమలు చేస్తాం." అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.కెమికల్ కంపెనీల్లో భద్రతకు సంబంధించి త్వరలోనే పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు సాధారణమైపోయాయని, ప్రాణాలకు విలువ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలకు త్వరలోనే అడ్డుకట్ట వేస్తామని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అచ్యుతాపురంలోని ఫార్మా కంపెనీలో చోటు చేసుకున్న ప్రమాదం చాలా బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ప్రమాదం వెనుక సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్టుగా తెలుస్తోందని చెప్పారు. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని గతంలో చాలా సార్లు చెప్పామని అన్నారు. ప్రజలు, కార్మికుల భద్రత కోసం సేఫ్టీ ఆడిట్ చేయించాలని చెప్పారు. కాలుష్య నియంత్రణ శాఖ తన పరిధిలో ఉందని... భద్రత వేరే శాఖ కిందకు వస్తుందని అన్నారు. మంగళగిరిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రతి వారం ఏదో ఒక ప్రమాదం జరగడం బాధను కలిగిస్తోందని పవన్ చెప్పారు. సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదని అన్నారు. రాబోయే 3 నెలల్లో పరిశ్రమల భద్రతపై కార్యాచరణ సిద్ధం చేస్తామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పవన్ తెలిపారు. పంజాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతంపై ఎన్డీయే కూటమి హామీ ఇచ్చిందని చెప్పారు. పంచాయతీ రాజ్ మలిదశ సంస్కరణలు మొదలుపెట్టామని తెలిపారు. ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా 13,326 పంచాయతీల్లో 87 పనులు పూర్తి చేసేలా 57లక్షల మందికి పని కల్పించేలా గ్రామ సభలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన రెండో రాష్ట్రం ఏపీ అని తెలిపారు. రెండో తరం సంస్కరణలతో మలి దశ విప్లవాన్ని ఏపీ నుంచి మొదలు పెడుతున్నామన్నారు. స్వాతంత్ర్యం, గణతంత్ర దినోత్సవ వేడుకలకు వంద రూపాయలు, 10వేలు, 250 రూపాయలను.. 25వేలకు పెంచి ఎన్డీఏ చిత్తశుద్ధిని చూపిందని పవన్ వెల్లడించారు. గ్రామ సభలు అంటే.. సమావేశాలు కాదని.. గ్రామాల అభివృద్ధికి బాధ్యత తీసుకోవడమని పేర్కొన్నారు. గ్రామ సభల్లో అందరూ పాల్గొనాలని.. దిగ్విజయం చేయాలని పవన్ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో గ్రామాల అభివృద్ధి చేసి చూపుతామని పవన్ పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో 40 వేల 578 కోట్ల జాతీయ ఉపాధి పథకం పనులు చేశారన్నారు. కానీ ఆ ఫలితాలు ఎక్కడా కనిపించలేదన్నారు. ఆ నిధులు సద్వినియోగం చేయలేదని పవన్ పేర్కొన్నారు. రూ.240 కోట్ల పై చిలుకు నిధులు పంచాయతీల నుంచి వచ్చేవన్నారు. 2019-23 కి 170 కోట్లు మాత్రం పంచాయతీల నుంచి ఆదాయం తగ్గించారన్నారు. వాటి కాళ్ల మీద అవి నిలబడేలా పంచాయతీల్లో ఆర్థికాభివృద్ధి సాధిస్తామని పవన్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి ఒక యూనిక్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న పంచాయతీల్లో అక్కడ ఉన్న ప్రత్యేకతలను గుర్తించి.. వాటికి మార్కెటింగ్ పెంచేలా గ్రామ సభల్లో చర్చ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో మార్పు కోసం ఓట్లు వేసేందుకు బాధ్యతతో ప్రజలు తరలి వచ్చారన్నారు. అదే విధంగా ఈ గ్రామ సభలకు కూడా తరలి వచ్చి.. మీ ఆలోచనలు పంచుకోవాలని పవన్ ప్రజలకు పిలుపునిచ్చారు.ముఖ్యంగా మహిళలు, యువత పాల్గొని.. సాధికారిత సాధించాలన్నారు. చాలా పంచాయతీల్లో భూములు ఉన్నా నిరుపయోగంగా ఉన్నాయని పవన్ తెలిపారు. స్వచ్ఛ భారత్ వల్ల బహిరంగ మల విసర్జన తగ్గిందన్నారు. అదే విధంగా ప్రతి గ్రామం క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. డెన్మార్క్ నుంచి 6వేల కోట్ల విలువ చేసే కలపను మనం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఏపీతో పోలిస్తే.. పావు వంతు కూడా ఉండని దేశం డెన్మార్క్ అని పేర్కొన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో అవసరమైన కలపను పెంచేలా చర్యలు చేపట్టాలని పవన్ తెలిపారు. నరేగా ఫండ్స్ ను కూడా 87 పనులకు అందిస్తున్నామన్నారు. ఎకో టూరిజానికి దగ్గరగా ఉండే పంచాయతీలు, నేత పరిశ్రమలు ఉన్న పంచాయతీలను సందర్శించేలా చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పంచాయతీలకు వచ్చిన నిధులు వివరాలు సర్పంచ్‌లకు కూడా తెలియని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందన్నారు. కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగినట్లు తన సమీక్షల్లో తేలిందన్నారు. సోషల్ ఆడిట్ చాలా బలహీనంగా జరిగిందని.. పారదర్శకత లోపించిందన్నారు. సోషల్ ఆడిట్ విభాగానికి పోలీసు అధికారిని నియమించే ఆలోచన చేస్తున్నామని పవన్ పేర్కొన్నారు.

### అదానీని కాపాడేందుకు

## మోదీ ప్రయత్నిస్తున్నారు

ప్రధాని మోదీ, అదానీపై షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. బ్రిటిష్ వారిపై నిస్వార్థంగా పోరాడి, స్వేచ్ఛనే లక్ష్యంగా కాంగ్రెస్ పోరాటం చేసిందని వివరించారు.అలుపెరగని సుదీర్ఘ సమరం చేసి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని చెప్పారు. ఈరోజు, మరోసారి, ప్రజాధనాన్ని లూటీ చేస్తూ, ప్రజల ఆస్తులను విచక్షణారహితంగా దోచుకుంటున్నకార్పొరేట్ జలగలను తరిమికొడతామని హెచ్చరించారు. వారిని పెంచిపోషిస్తున్న, వారిచేతిలో ఉన్న రిమోట్ కంట్రోల్‌తో నడుస్తున్న మోదీ సర్కారుపై కాంగ్రెస్ పార్టీ, దేశం కోసం మరొక పోరాటం సాగిస్తోందని షర్మిల ఉద్ఘాటించారు.

### మోదీ సర్కారు దివాళాకోరుతనం..

"సెబీ చీఫ్ మాధబి పూరీపై వచ్చిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపకుండా, అదానీ పెట్టుబడులకు సంబంధించి ఆమె పాత్ర గురించి యావత్ దేశం నిరసన తెలుపుతున్న వేళ, నిమ్మకు నీరెత్తకుండా, మౌనం వహిస్తూ, పైపెచ్చు అటు ఆమెను, ఇటు అదానిని కాపాడే కుటిల ప్రయత్నాలను మోదీ చేస్తున్నారు. మోదీ సర్కారు దివాళాకోరుతనాన్ని నిరసిస్తూ, ఇండియా కూటమి నేడు దేశవ్యాప్తంగా ఈడీ ఆఫీసుల ఎదుట ధర్నాలు నిర్వహిస్తోంది. దేశంలోని 10 కోట్ల మంది పెట్టుబడిదారుల ఆందోళనను ఏమాత్రం పట్టించుకోకుండా, నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తున్న బీజేపీ సర్కారును నిలదీస్తూ, మాదబీ పూరి విషయంలో వెనువెంటనే వేసి, సీబీఐ, ఈడీ సమగ్ర విచారణకు ఆదేశించాలని, 140 కోట్ల ప్రజల తరపున కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది" అని షర్మిల పేర్కొన్నారు.

### అదానీపై దర్యాప్తు చేయాలి..

"ఇలాంటి క్యాపిటలిస్టు రక్కసి ధోరణిని ప్రజలమీదకు రుద్దుతూ, ప్రభుత్వ సంస్థలను తన జేబుసంస్థలుగా మార్చి, కేవలం ప్రతిపక్షాల మీద కక్షపూరిత దాడులకు మాత్రమే వాటిని వాడుకునే మోదీ నియంత పాలనపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది. అదానీ లాభాలు మోదీ లాభాలుగా, అదానీ సంస్థల వృద్ధి, బీజేపీ వృద్ధిగా మారిన దారుణ పరిస్థితుల్లోకి మోదీ దేశాన్ని నెట్టేశారు. అదానీపై దర్యాప్తు ప్రారంభించడం ప్రభుత్వానికి నైతిక,వృత్తిపరమైన బాధ్యత. ఇంత తీవ్రమైన ఆరోపణపై మౌనం వహించి, ఎదురు, మీ కార్పొరేట్ మిత్రులను కాపాడటానికి అన్ని కుటిల మార్గాలను వాడుకోవటం ఎంతో సిగ్గుచేటు" అని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అచ్యుతాపురం ఘటన బాధాకరం

ఎల్.జి పాలిమర్స్ ఘటనలో అప్పటి వైసీపీ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ వెల్లడించారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అచ్యుతాపురానికి బయలుదేరి వెళ్లారు. కాసేపటిక్రితమే విజయవాడ ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి హెలికాప్టర్లో నావెల్ కస్టల్ బ్యాటరీ చేరుకుని అక్కడ నుంచి రోడ్డు మార్గాన మెడికవర్ హాస్పటల్‌కు చంద్రబాబు చేరుకోనున్నారు. అచ్యుతాపురం ఎసెన్సియా ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలతోపాటు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించనున్నారు. అనంతరం ప్రమాదం జరిగిన ఎస్ఎన్షియ అడ్వాన్స్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీని పరిశీలించనున్నారు."ఒక్కరోజులో మా బతుకులు తలకిందులైపోయాయి. మా వాళ్ల శవాల్ని తెచ్చి ఇక్కడ పెట్టారు. ప్రమాదం జరిగాక.. మా లోకల్ ఎమ్మెల్యే, ఎంపీ ఎవరూ వచ్చింది లేదు. ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ నుంచి స్పందన లేదు" అంటూ అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీ బాధిత కుటుంబాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి.గురువారం వైఎస్సార్‌సీపీ నేతలు కింగ్ జార్జ్ ఆస్పత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆ సమయంలో బాధిత కుటుంబాల ఆవేదన విని.. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ చలించిపోయారు. "అచ్యుతాపురం ఘటన దురదృష్టకరం. కానీ, పాలక పార్టీ తీరు బాధాకరం. బాధితుల్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నష్టపరిహారంపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. ఇంత నిర్లక్ష్యం తగదు. బాధితులకు భరోసా కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఘటనకు బాధ్యులు అయిన యాజమాన్యం మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. సీఎం చంద్రబాబు కేజీహెచ్‌కు ఎందుకు రాలేదు?. మా పార్టీ డిమాండ్‌ను ఇప్పటికే అధినేత వైఎస్‌జగన్ ప్రకటించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. మా ప్రభుత్వం ఎల్జీ పాలీమర్స్ ఘటనలో కోటి రూపాయల పరిహారం ఇచ్చింది. కానీ, ఈ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది. ఎన్ని కోట్లు ఇచ్చినా.. పోయిన ప్రాణం తిరిగి రాదు. కానీ, బాధిత కుటుంబాలకు పరిహారంతోనే ఆదుకోవాలి. మృతుల కుటుంబాల్ని ప్రభుత్వం పరామర్శించకపోవడం మంచి సంప్రదాయం కాదు. రేపు బాధితుల్ని వైఎస్ జగన్ పరామర్శిస్తారు" అని బొత్స తెలిపారు.

## ఎసెన్షియా కంపెనీ దుర్ఘటన అత్యంత బాధాకరం

పరిహారం ప్రకటించడం జరిగిందన్నారు. క్షతగాత్రులను కూడా ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. గాయపడిన వారికి ప్రభుత్వం ఇప్పటికే మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యాజమాన్యంపై ఇప్పటికే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టిందని మంత్రి బీసీ జానర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. అచ్యుతాపురం ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారాన్ని మోదీ ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50 వేల పరిహారాన్ని కేంద్రం ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించింది. ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు పరిహారాన్ని ప్రభుత్వం తరుపున విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్ ప్రకటించారు. కేజీహెచ్‌లో మార్చురీ వద్ద మృతుల కుటుంబ సభ్యులను కలెక్టర్ ఓదార్చారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. అచ్యుతాపురం సెజ్ బాధితులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని..

## నార్పల మండల దండోరా నాయకుల ఆధ్వర్యంలో ఎస్సై రాజశేఖర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు



నార్పల, **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** సాధారణ బదిలీలలో భాగంగా బదిలీపై వెళ్తున్న ఆయనను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దండోరా నాయకులు... గడ్డం నాగేపల్లి హనుమంతు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు మాట్లాడుతూ... మండలంలో ఎస్సై రాజశేఖర్ రెడ్డి దళితుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి సమస్యలను సామరస్యంగా... పరిష్కరించి దళితుల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇటువంటి వ్యక్తి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని వారు ఆకాక్షించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్లపల్లి వీరప్ప, గూగూడు సాయి, గడ్డం నాగయ్య పల్లి చంద్ర, కేశేపల్లి రాజు, నడిమిదొడ్డి ప్రసాద్, నా ర్పల మండల అధ్యక్షులు కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ స్వప్నను కులం పేరుతో తిట్టి,కొట్టిన ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లయ్య పై చర్యలు తీసుకోండి....

సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే పూనమనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి నీ కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం....



రామగుండం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** దళిత మహిళా సింగరేణి కార్మికురాలు జనగామ స్వప్నను కులం పేరుతో తిట్టి, కొట్టిన మడ్డి ఎల్లయ్య పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ జిల్లాలో జరుగుతున్న సిపిఐ మహాసభల్లో జాతీయ నాయకులను రాష్ట్ర నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ కోఆర్డినేటర్, ఎస్ వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ సూచన వరకు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి తరాల సందీప్, నాయకత్వంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ని కలిసి, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని తిలక్ నగర్ లో నివాసం ఉండే ఎస్సీ కులానికి చెందిన జనగామ స్వప్న సింగరేణి కార్మికురాలుగా ఆర్ జీ.వన్ డివిజన్లో పనిచేస్తుందని ఆమెను తిలక్ నగర్ నుండి ప్లాను ప్రకారం బస్టాండ్ కాలనీకి తీసుకొని వెళ్లి బస్టాండ్ కాలనీలో తన ఇంటి వద్ద ఏఐటీయూసీ, సెంట్రల్ కమిటీ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, సిపిఐ సీనియర్ నాయకులు మడ్డి ఎల్లయ్య, అతని కొడుకు అతని అనుచరులు, అర్ధరాత్రి జనగామ స్వప్నను ఎస్సీ కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టి అత్యాయత్నం చేశారని సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ దృష్టికి సిపిఐ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు దృష్టికి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుచాడ వెంకటరెడ్డి దృష్టికి,



దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యేసు రత్నం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, దళిత అణగారిన వర్గాలకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు అండగా ఉండాల్సిన సిపిఐ ఏఐటీయూసీ దళిత వర్గాలకు కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని, కొంతమంది నాయకుల వల్ల ఏఐటీయూసీ సిపిఐ అభాసు పాలు అవుతుందని, మడ్డి ఎల్లయ్య లాంటి వారి వల్ల పార్టీకి ఏఐటియుసికి నష్టమే గాని ఎలాంటి ఉపయోగం లేదని జాతీయ రాష్ట్ర నాయకత్వం కు ఇచ్చిన లేఖలు పేర్కొన్నారు. ఎన్ని తప్పులు చేసినా పొరపాట్లు,చేసిన, మడ్డి ఎల్లయ్యను ఏఐటీయూసీ కేంద్ర కమిటీ అధ్యక్షులు,వాసిరెడ్డి సీతారామయ్య కాపాడుతున్నారని జాతీయ నాయకులకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. మడ్డి ఎల్లయ్య పై తక్షణమే చర్యలు తీసుకొని దళిత సింగరేణి మహిళా కార్మికురాలికి న్యాయం చేయాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. సిపిఐ జాతీయ రాష్ట్ర నాయకులను కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరాల సందీప్ తో పాటు జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి.....

-వైరల్ జ్వరాల పై నివేదిక అందించాలి...

-జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....



రామగుండం**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి బ్లాక్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు దాదాపు 800 మంది ఔట్ పేషెంట్ నమోదవుతున్నాయని, అధికంగా వైరల్ జ్వరాలకు సంబంధించిన కేసులు వస్తున్నాయని వైద్యాధికారులు తెలుపగా, ఏ ప్రాంతం నుంచి ఎక్కువగా వైరల్ జ్వరాల ఓపి కేసులు వస్తున్నాయో నివేదికను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో జనరల్ వార్డ్, ఐసియూ, ఆపరేషన్ థియేటర్ లను కలెక్టర్ పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రస్తుతం 72 మందికి ఇన్ పేషెంట్ సేవలు అంది స్తున్నామని అధికారులు తెలుపగా, ఆసుపత్రిలో అవసరమైతే పడకల సంఖ్య పెంచే విధంగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వైద్యుల సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని, ప్రజలకు మెరుగైన



వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఉచితంగా అందజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న ఆయుష్ కేంద్రం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు నైతిక విలువలు ఉంటే ఆదాని సంస్థలతో పాటే రాహుల్ రాబర్ట్ వద్రా రేవంత్ రెడ్డి సిద్దిరామయ్య పై విచారణ చెయ్యమంటే బాగుండేది లి

డా జాడి రామరాజు నేత



కన్నాయిగూడెం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఆగస్టు 23 శుక్రవారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో భారతీయజానాతపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజునేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ రాబర్ట్ వాద్ర కర్ణాటక ముఖ్యమంత్రి చేసిన మూఢ కుంబకోణం ఆరోపణలపైనా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఓటుకు నాట్ కేసు పైన దళిత బహుజన వర్గాల భూములు బెదిరించి తీసుకొని 72 కేసులలో ముద్దాయి గా ఉన్న కేసులపైనా సిబిఐ దర్యాప్తు చెయ్యాలని నిరసనలు కాంగ్రెస్ నాయకులు మంత్రులు తెలియచేస్తే బాగుండేదిదాని అన్నారు అదే విదంగా నైతిక విలువలు లేకుండా జనవరి 17న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదాని సంస్థతో రు 12400 కోట్లతో ఒప్పందం ఎందుకు కుదుదుర్చుకున్నారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని అన్నారు అదే విదంగా కాంగ్రెస్ మంత్రులకు కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాహుల్ గాంధీ రాబర్ట్ వాద్రా రేవంత్ రెడ్డి ఓటుకు నాట్ కేసుపై విచారణ జర్పించాలని కారాలని అన్నారు అదే విదంగా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలను తప్పు తోవ పట్టించడం కొసం మరో ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు

## ఎన్డీఏ ప్రభుత్వ సారథ్యంలో గ్రామ స్వరాజ్యం ప్రారంభమైంది...



నార్పల, **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఒకే రోజు రాష్ట్రంలో 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం గ్రామాల అభివృద్ధికి పునాదిగా చెప్పవచ్చు... మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మకు మార్పులు తీసుకురావడంవల్ల గ్రామాలలో పేదరికం తగ్గుతుంది... గ్రామాలు స్వయం శక్తి పోషకాలుగా అభివృద్ధి చెందాలన్నదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం..జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ ,శ్రీమతి పెండ్యాల శ్రీలత. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు అనంతపురం రూరల్ పంచాయతీలో అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ శ్రీ ఉదయ్ సభాద్యాక్షతన గ్రామ సభను నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్



కో-ఆర్డినేటర్ శ్రీమతి పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ గ్రామాలే దేశానికి వెన్నెముక అనే నినాదంతో గ్రామాలు సాధికారత సాధిస్తేనే రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి వైపు పయనిస్తాయని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుభవంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ , గ్రామాలను అభివృద్ధి పదం వైపు నడిపించాలని ఏకకాలంలో ఒకేసారి 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి ఆయా సమస్యలకు పరిష్కారం చూపే విధంగా మరియు 4500 కోట్ల నిధులతో 87 రకాల పనులతో గ్రామీణ అభివృద్ధి జరిగేలా 54 లక్షల కుటుంబాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కల్పించే లాగా ఈరోజు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది.. గతంలో వైకాపా ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసి సర్పంచులను రబ్బరు స్టాంపులుగా తయారు చేసి పంచాయితీలకు నిధులు లేకుండా చేసింది నేడు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పంచయితీలపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి వాటికి నిధులు కూడా విడుదల చేసి సర్పంచుల గౌరవాన్ని పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ,టీడీపీ,బీజేపీ నాయకులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.ఇట్లు...జనసేనపార్టీ మహిళా కార్యాలయం అనంతపురం.

## ఉచిత నేత్ర చికిత్స శిబిరం

జీసస్ మినిస్ట్రీస్ విజయ ఫౌండేషన్ సౌజన్యంతో



ఏలేశ్వరం, **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** స్థానిక చైతన్య నగర్ కాలనీలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించింది. బడుగు బలహీన వర్గాలు ఎక్కువగా నివసించే కాలనీలో జీసస్ మినిస్ట్రీస్ విజయ ఫౌండేషన్ సౌజన్యంలో పాస్టర్ సమర్పణ రావు చర్చి ప్రాంగణంలో నిర్వహించిన చికిత్స శిబిరంలో పిఠాపురం కు చెందిన క్రిస్టియన్ మెడికల్ హాస్పిటల్ డాక్టర్లు సుమారు 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 15 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం పిఠాపురం అగ్రహారం ఆసుపత్రికి తరలించారు. శశి స్వామి ఆధ్వర్యంలో నిర్వహింపబడిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరంలో పాస్టర్ సమర్పణ రావు, ప్రసాద్ మాస్టారు, గునుపూడి కొండబాబు, శశి వెంకటేష్, శ్రీను, తదితరులు రోగులకు సహాయ సహకారాలు అందించారు.

## తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి



ఏలేశ్వరం,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** స్థానిక వెంగమాంబ క్వారీ వద్ద శుక్రవారం తెల్లవారుజామున దుందుర్తి సూరిబాబు అనే వ్యక్తి కుటుంబంతో నివాసం ఉంటున్న తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అయి,ఆ కుటుంబం సర్వం. కోల్పోయింది. సుమారుగా 4 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించింది. సూరిబాబుకి 10తరగతి, 9వ తరగతి చదువుతున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారు చదువుకునే పుస్తకాలు సైతం పూర్తిగా దగ్ధం అయ్యాయి.నగదు 50 వేల రూపాయలతో పాటు బంగారం, ఇంట్లో సామాన్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి.ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు.

## గ్రామ ప్రథమ పౌరురాలను విస్మరించడం తగదు

-గ్రామసభ నిర్వహణలో సర్పంచ్ కీలక భాగస్వామి

-కనీసం సమాచారం ఇవ్వకుండా వ్యవహరించడం తగునా

-తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం



ఆముదాలవలస,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏదైనా గ్రామంలో గ్రామ సభ నిర్వహించినప్పుడు, సంబంధిత గ్రామ సర్పంచ్ కు, వార్డు సభ్యులకు కనీస సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, తొగరాం గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను, క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు అధికారులతో కలిసి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. తమ గ్రామంలో గ్రామ సభ నిర్వహణకు సంబంధించి, కనీస సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఆమె విస్మయం వ్యక్తం చేశారు. అధికారులకు ఇది తగునా అంటూ ఆమె ప్రశ్నించారు. శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద గ్రామస్తులతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు. గ్రామసభలు నిర్వహించినప్పుడు చర్చించాల్సిన అజెండాలో అంశాలను, గ్రామ సర్పంచ్ కు తెలియజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం పై ఉందన్నారు.తమ గ్రామంలో సచివాలయం వద్ద, గ్రామ సభ నిర్వహణకు తీసుకోవలసిన చర్యలు,కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇటువంటి చర్యలు గ్రామ ప్రథమ పౌరులను అవమానించినట్లేనని అన్నారు. తమ నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రలో అధికారపక్షంలోనూ ప్రతిపక్షంలోనూ సుదీర్ఘకాలం ఉన్నామన్నారు.ఎప్పుడు ఇటువంటి పరిస్థితులు ఏర్పడలేదన్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి, గ్రామసభల నిర్వహణలో ఆయా గ్రామ సర్పంచులకు తగిన భాగస్వామ్యం కల్పించేలా చొరవ చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహణ హర్షనియం: పైడి మురళీమోహన్



ఆముదలవలస **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** మండలం పరిధిలోని పురుషోత్తపురం లో స్థానిక సర్పంచ్ మరియు కార్యదర్శులు నిర్వహించిన గ్రామసభలో స్థానిక మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్ పాల్గొని గ్రామ అభివృద్ధి అంశాలను చర్చించారు. గతంలో పంచాయతీలోని నిధుల మళ్లింపు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగకపోవడం, ఎక్కడ సమస్యలు అక్కడే నేటికీ దర్శనం ఇవ్వడం గత ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమై అన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా గ్రామ ప్రజలను మమేకం చేస్తూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ పైడి నరసింహ అప్పారావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కిల్లి సిద్దార్థ్, బీజేపీ నాయకులు పైడి ఏకాంబరం, కూటమి నాయకులు మరియు గ్రామపంచాయతీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు పునర్వైభవం: పేడాడ రామ్మోహన్



ఆముదాలవలస నియోజకవర్గం**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** పొందూరు పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ పంచాయతీలలో అభివృద్ధికి ఆటంకం కలిగించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు పంచాయతీలను బలోపేతం చేస్తూ గ్రామ అభివృద్ధిలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసేందుకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించడం గర్వకారణమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యలకల రమణ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు, మండల ఉపాధ్యక్షులు కొంచాడ సూర్య, కోరాడ రాజు, మండల ప్రధాన కార్యదర్శి బెల్లాన శివ, సంయుక్త కార్యదర్శి కొంచాడ సిమ్మి నాయుడు, దువ్వాడ కరుణ సాగర్, ముల్లు హరినాథ్, ఆశపు శివ మరియు స్థానిక జనసేన శ్రేణులు, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేటీఆర్ చేసే ఆరోపణలు కోడి గుడ్డు మీద ఈకలు పీకడం లాంటివే..!!

కాంగ్రెస్ పార్టీ చేవాళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్..!!




వికారాబాద్ **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను గ్యారెంటీగా అమలు చేసే పార్టీ టిఆర్ఎస్ పార్టీ లాగా కల్లబొల్లి మాటలు చెప్పే పార్టీ కాదు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధి తో, ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలన పై, బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కేటీఆర్ చేస్తున్న విమర్శలు, కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్టు ఉన్నాయని, చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీం భరత్ గట్టి కౌంటర్ ఇచ్చారు. శు క్రవారం నాడు స్థానిక మండల, జిల్లా స్థాయి నాయకులతో ఏర్పాటు చేసిన భారీ పత్రికా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ , కనీసం ఉద్యోగులకి ఒకటో తారీఖు జీతం ఇవ్వలేని బి ఆర్ ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న హామీలను చూసి ఓర్వలేక దిగజారుడు ఆరోపణలు చెయ్యడం హాస్యాస్పదం అన్నారు, ఉద్యోగాలకు ఒకటో తారీఖు జీతాల పంపిణీ మొదలు, మహిళల కు ఉచిత బస్ సౌకర్యం, రైతు రుణమాఫీ లాంటి హామీలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్న తీరును భీం భరత్ వివరించారు. ఇప్పటికైనా కేటీఆర్, మరియు ఇతర బి ఆర్ ఎస్ నాయకులు ప్రాజా తీర్పుని గౌరవించి మాట్లాడాలని హితవు పలికారు ఇప్పటికే గత ప్రభుత్వ దొరల పాలకులను ప్రజలు గల్లా పట్టి , గద్దె దింపారని తెలిపారు. ఈ పత్రికా సమావేశం లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి యు ఎఫ్ ఐటిసి చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు మానయ్య , సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి , బద్రప్ప ,మండల ఉపాధ్యక్షుడు రవి, చేవెళ్ళ రాములు , సాయి , జైపాల్ రెడ్డి , మహేందర్ , సత్య నారాయణ మరియు సీనియర్ నాయకులు తదితరులు నాయకులు.... స్థానిక, మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణసర్కారు మారిన సరికాని రోడ్లు..!!

## -అధ్వానంగా మారిన నవాబుపేట్ మండల్ పలు గ్రామాలలో రోడ్లు..!!

## -తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులుగ్రామాల ప్రజలు..!!




వికారాబాద్. **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** నవాబు పేట్ మండలంలోని పలు గ్రామాలలో భేట రోడ్లు అద్వారంగా మారాయి. గుంతలు ఏర్పడ్డాయని ఇది వర్షాకాలం కావడంతో ఆ గుంతలలో నీళ్లు నిండి ఇంకా రోడ్డు పాడైపోయిందని దీనివలన ముఖ్యంగా ఆ మార్గం లో ప్రయాణించే చిట్టి గడ్డ నవాబుపేట్ ఎల్లకొండ గొల్లగూడ , పలు గ్రామాలకు చెందిన వాహనదారులు తీవ్ర అలాగే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు ఈ రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా ఇలాగే ఉందని గత ప్రభుత్వ నాయకులకు చెప్పిన పట్టించుకోలేదని వారు తెలిపారు ఇప్పటికే ఇందుకు సంబంధించిన అధికారులను వారు సంప్రదించామని తెలిపారు. కనీసం ఈ ప్రభుత్వంలో అయినా రోడ్డు మరమ్మతు పనులు సత్వరంగా పూర్తి చేసి తమని ఈ ఇబ్బంది నుంచి బయటపడేయాలని ఆయా గ్రామాల ప్రజలు వాన దారులు వారు కోరడం జరిగింది.

# వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన అక్నాపూర్ వాగు.

## -అక్నాపూర్ పూలపల్లి మధ్యలో నిలిచిపోయిన రాకపోకలు.

## -రైతుల పంట పొలాలకు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారిన అక్నాపూర్ వాగు.



వికారాబాద్ జిల్లా నవాబుపేట్ **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ నుండి నారెగూడెం వెళ్లే దారిలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అక్నాపూర్ వాగుకు గండి పడటం జరిగింది. స్థానిక గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... నవబుపేట్ మండల పరిధిలోని అక్నాపూర్ వాగు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం వాగులో ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో రైతులకు రాకపోకలు నిలిచిపోయాయి. అక్నాపూర్ గ్రామం నుండి పూలపల్లి గ్రామానికి వెళ్లేందుకు ఈ దారి గుడా ప్రయాణం చేసేవారు. అదేవిధంగా అక్నాపూర్ గ్రామంలో పండించే పంటలు కూడా హైదరాబాదుకు అమ్మడానికి తీసుకువెళ్లేందుకు ఈ దారిని ఉపయోగించుకునే వారని తెలిపారు. అక్నాపూర్ గ్రామంలోని రైతులు కూడా వారి పంట పొలాలను సాగు చేసుకునేందుకు ఈ రోడ్డుని ఉపయోగించుకునే వారని తెలిపారు. గతంలో ఈ వాగులో పెద్ద గుమ్మిలు వేసి దానిపైన సిసి రోడ్డు వేయడం జరిగింది. ఆదివారం రాత్రి సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి భూమిపై ఉన్న సిసి రోడ్, వాగు కు ఉన్న ఇరువైపుల మట్టి మొత్తం కొట్టుకుపోవడంతో రైతులకు అనేక ఇబ్బందులు తలెత్తడం జరిగింది. ఈ రోడ్డును ఉపయోగించుకొని పూలపల్లి గ్రామం మీదుగా హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణించే ప్రయాణికులకు కూడా తీరని లోటు ఏర్పడడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్నాపూర్ బ్రిడ్జి నిర్మించాలని తెలిపారు. బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రయాణికుల రాకపోకలతోపాటు రైతుల పంట పొలాలకు వెళ్లడానికి ఉన్న సమస్యలు కూడా సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

# నార్వల స్మశానంలో కొత్తగా సమాధుల నిర్మించరాదు.



నార్వల, **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఎంపీడీవో దివాకర్ నార్వల గ్రామంలోని హిందూ స్మశాన వాటిక యందు ఇప్పటికే సమాధులు అధికంగా నిర్మించడంతో కొత్తగా మరణించిన వారిని పూడ్చడానికి అవకాశం లేకుండా ఉందని. ఇకమీదట స్మశానంలో ఎవరు కూడా సమాధులు నిర్మించకూడదని ఎంపీడీవో దివాకర్ గారు, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు తెలిపారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా కొత్తగా సమాధులు నిర్మిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వికారాబాద్ మండలం పీరంపల్లిలో కల్లు తాగి అస్వస్థత గురైన వారిని ఆసుపత్రిలో పరామర్శించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మండల మదిలోని ఇదం పల్లి గ్రామంలో ఈత కల్లు కాదు తాటి కల్లు కాదు అది డైజోఫామ్ కల్లు కల్తీకల్లు తాగకండి వికారాబాద్ లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కల్తీకల్లును పూర్తిగా నిషేధించాలి మృతిచెందిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలి కల్లు తాగి అస్వస్థత గురైన వారిని మెరుగైన వైద్యం అందించాలి.అనుమతి లేని కల్లు దుకాణాలను బంద్ చేయాలి.అధికారులపై చర్యలు తీసుకోవాలి. వికారాబాద్ మీడియాతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎంపీ తో పాటు బాధితులను పరామర్శించిన వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు"ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కోట్ పల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవరంలో స్వర్ణ గ్రామ పంచాయత్ గ్రామసభ

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏలేశ్వరం మండలంలోని ఎర్రవరం గ్రామంలో స్వర్ణ గ్రామ పంచాయత్ గ్రామసభ నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారి,మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ అధిక దిగబడులు సాధించాలని, సాధ్యమైనంతవరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించి,పురుగుమందులు ఎరువులు వాడకం తగ్గించాలని ఆమె అన్నారు. స్పెషల్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఈ "స్వర్ణ గ్రామపంచాయత్" గ్రామసభ నిర్వహించడం జరుగిందని తెలిపారు. ఈ గ్రామసభ నందు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమ పాంప్లెట్స్, పోస్టర్స్ మరియు బ్రోమోడయోలిన్ మందును వరుపుల సత్యప్రభ రాజా చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి),జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వరుపుల తమ్మయ్య బాబు, ప్రతినిధులు,అధికారులు,రైతులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# స్వర్ణవారిగూడెం కూటమి ఆధ్వర్యంలో గ్రామసభ ప్రశాంతంగా జరిగింది



జీలుగుమిల్లి **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, స్వర్ణ వారి గూడెం పంచాయతీ పరిధిలో ,గ్రామ సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు గత ప్రభుత్వ హయంలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ పంచాయతీలలో అభివృద్ధికి ఆటంకం కలిగించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీలను బలోపేతం చేస్తూ గ్రామ అభివృద్ధిలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసేందుకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించడం గర్వకారణమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని వివిధ సమస్యల మీద పరిష్కార దిశగా అడుగులు వేశారు. మంచినీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పంట పొలాల్లో షెడ్లు, పశువుల షెడ్లు, వివిధ కార్యక్రమాలకి గ్రామ ప్రజలు అధికారులకు ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్, నూప వెంకటేశ్వరావు, తొమ్మిదేళ్ల శ్రీనివాసరావు, కాకర్ల రత్న ప్రసాద్, ఉండవల్లి సోమసంద్రం, ఈడుపుగంటి వెంకటేశ్వరావు, జుత్తుగా పవన్ కుమార్, 9 ఏళ్ల వెంకటరత్నం, సెక్రెటరీ, సతీష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్, కిషోర్, తొమ్మిది ఏళ్ల రవి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయండి: యుటిఎఫ్ డిమాండ్



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ అమరచింత మండల అధ్యక్షులు కార్యదర్శి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని శుక్రవారం అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అగ్రిప్ప మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసే ప్రక్రియ ఏమాత్రం ముందుకు సాగడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న ఇంకా సిపిఎస్ విధానంపై స్పష్టతనివ్వడం లేదని ఆరోపించారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



శేరిలింగంపల్లి నియోజకవర్గం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** 124 డివిజన్ పరిధిలోని ఎచ్.ఎమ్.టి శాతవాహన నగర్ రాంకి పెరల్ మెయిన్ గేట్ ఎదురుగా ఇరవై ఐదు లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ



రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారూఖ్, ఖలీమ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాలికలకు వైద్య పరీక్షలు



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** అమరచింత మండలం పాపిరెడ్డి పల్లి గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమరచింత మున్సిపల్ అధికారులు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. డ్రైడే ఫ్రైడే,, కార్యక్రమం లో పాఠశాల విద్యార్థినిలకు ప్రత్యేక వైద్య బృందం చే ,,కంటి పరీక్షలు ఆరోగ్య పరీక్షలు, నిర్వహించారు. వర్షాకాలంలో సీజన్ లో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా డాక్టర్ ని సార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ పాఠశాలలో విద్యార్థుల భోజన వసతిని, వంట పాత్రలను, తనిఖీ చేశారు, పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీ నూరుల్ నజీబ్, వార్డు ఆఫీసర్, ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్లు, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపెల్లి జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ సమావేశం....




రామగుండం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ పెద్దపల్లి జిల్లా సమావేశం గోదావరిఖని గాంధీనగర్ లోని టూవీలర్ మెకానిక్ కార్యాలయంలో రామగుండం కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు అంబాల శంకర్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, జిల్లా ఇన్చార్జి కాసిపేట రాజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ రేణిగుంట్ల సురేష్ లు హాజరై మాట్లాడుతూ. ఈ నెల 25న. హనుమకొండలో జరుగు రాష్ట్ర స్థాయి ఆటో యూనియన్ల జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని, జిల్లా నుండి అధిక సంఖ్యలో ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, డ్రైవర్లు హాజరై విజయవంతం చేయాలని, భవిష్యత్తు పోరాటాల కోసం రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాలను పెద్దపెల్లి జిల్లాలో అమలు చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లు చేస్తున్న పోరాటానికి సంగిభావంగా రామగుండం టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండి ముజీబ్ ఖాన్ మద్దతుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి మహేందర్, ఎస్ సురేష్, రాజకుమార్, రాజు, క్రాంతి ఇంకా అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి






రేపల్లె **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** కలకత్తా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన...దేశవ్యాప్తంగా వైద్యసిబ్బంది రక్షణకు సమగ్ర చట్టంచేయాలి,అన్ని స్థాయిల్లో లైంగికవేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని... సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ డిమాండ్..రేపల్లె బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కలకత్తా ఆర్జీకార్ హాస్పిటల్ వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారంనిరసనతెలియజేశారుఈకార్యక్రమంలో దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్రచట్టం చేయాలని, అత్యాచార నిందితులను కాపాడాలనుకేవారికి కఠిన కారాగారశిక్ష విధించాలని,దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు నిరోధకకమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్,అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే. ఝాన్సీలు మాట్లాడుతూ మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నలలో స్పష్టమైందని తెలిపారు.ఆసుపత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశపూర్వకంగానే వైద్య విద్యార్థిని హతమార్చడం కోసం అత్యాచారం చేశారని అనుమానం వ్యక్తంచేశారు. ఆసుపత్రిపై ముక దాడిని ప్రోత్సహించిన రాజకీయ




నాయకులను, దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నిర్భయ ఘటన తర్వాత కూడా వేలమంది మహిళలపై అత్యాచారాలు కొనసాగుతున్నయని,బిల్ కేస్ భాను కేసులో అత్యాచార నిందితులను విడుదలచేసి సన్మానించిన ఘనత బిజెపి నాయకులకే చెందుతుందని,దేశానికి వన్నెతెచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడింది కూడా బిజెపి నాయకులేనని గుర్తు చేశారు.సుప్రీంకోర్టు ఎన్ని చట్టాలు చేసినా అమలుచేసే రాజకీయనాయకుల మెదళ్లలో విషపూరిత ఆలోచనలు ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారతాయని, కలకత్తా జూనియర్ డాక్టర్ అత్యాచారంలో అత్యంత దారుణంగా పైత్యాවికంగా దాడి చేసి హత్య చేయటం సిగ్గుచేటు అని దేశంలో ఇలాంటి ఘటనలు జరగకుండా మహిళలు బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ అంగన్వాడి వర్కర్స్, ఆశావర్కర్స్,ఐకెపి వివోఏ లా యూనియన్ నాయకులు కే.ఝాన్సీ,వై. మేరీమణి,కే.రత్నకుమారి, సిహెచ్. వీరలక్ష్మి గ్లోరీ,శేషుకుమారి,కృష్ణకుమారి, బెబిరాణి సిఐటియు నాయకులు కే.రమేష్, కె.వి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపల్ గా భాగ్య వర్ధన్ రెడ్డి



ఆత్మకూరు వనపర్తి జిల్లా **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఆత్మకూర్ జూనియర్ కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపల్ గా ఎం భాగ్య వర్ధన్ రెడ్డి శుక్రవారం తన బాధ్యతలను స్వీకరించారు. ఈ క్రమంలో ఆత్మకూరు వనపర్తి జిల్లా వోకేషనల్ లెక్చరర్స్ సంయుక్తంగా భాగ్య వర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆర్జెడి వరంగల్ ఆదేశాల మేరకు ఆయన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆత్మకూరు వనపర్తి లెక్చరర్స్ టీజే విశ్వేశ్వర్ కురుమూర్తి రాఘవేంద్రరావు చైతన్య రాణి పావని చంద్రశేఖర్ రెడ్డి ఉదయ భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు సునీల్ కళాశాల సిబ్బంది భాస్కర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# టి.గంగన్నగూడెం గ్రామ అభివృద్ధి దిశగా అడుగులు సర్పంచ్ కోర్స్ వెంకటలక్ష్మి



జీలుగుమిల్లి **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం,టి .గంగన్నగూడెం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఒకే రోజు రాష్ట్రంలో 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం గ్రామాల అభివృద్ధికి పునాదిగా ఉంటుందని అన్నారు. మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మకు మార్పులు తీసుకురావడంవల్ల గ్రామాలలో పేదరికం తగ్గుతుంది... గ్రామాలు స్వయం శక్తి పోషకాలుగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం గ్రామ సభను నిర్వహించడం జరిగింది అభివృద్ధి పదం వైపు నడిపించాలని గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి ఆయా సమస్యలకు పరిష్కారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద



ఉపాధి కల్పించే లాగా గ్రామసభలు నిర్వహించారు. మరుగుదొడ్లు, విద్యుత్ ,కొళాయి, వంట గ్యాస్ కలెక్షన్లు, మురుకునీరు, ఘన వ్యర్థాలు నివారణ, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, డ్రైనేజీలు, పట్టు పరిశ్రమ షెడ్లు, వివిధ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ కొర్సా వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్, గీగ రమేష్, కుంజ రాంబాబు జనసేన, కొమరం వెంకటేశ్వరరావు, సెక్రటరీ దివ్య తేజ, ఫీల్డ్ అసిస్టెంట్ చక్రవర్తి, నవీన్ మణిమాల, కోర్స్ సోమరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆధమరిసి ప్రయాణిస్తే ఆసుపత్రికి వెళ్లాల్సిందే కాకినాడ వెళ్లే రహదారిలో ప్రమాద కరంగా ఏర్పడిన గుంతలు





కాకినాడ జిల్లా, జగ్గంపేట,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** జగ్గంపేట నుండి కాకినాడ వైపు వెళ్లే రహదారి లో జగ్గంపేట గ్రామ శివారు మలుపు వద్ద గుంతలు ప్రమాదకరంగా మారాయి, ఈ రహదారి లో ఎప్పుడు రద్దీగా వాహన దారుల రాక పోకలు జరుగుతుంటాయి, కాకినాడ వెళ్లే మార్గంలోని జగ్గంపేట శివారు మలుపు కావడంతో వాహనదారులుకు గుంతలు కనిపించక, అందులోను వర్షాకాలం కావడంతో వాహనదారులు గుంతలులో పడి ప్రమాదాలుకు గురి అవ్వడం జరుగుతుంది,ఇటీవల గోకవరం రోడ్డు లో ఇటువంటి గుంతలు లో పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలుకు గురి అవ్వడం జరిగింది, ప్రజలుకు ఎదైనా ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు చేపట్టే కన్నా, ముందు గానే ఇటువంటి ప్రమాదకర గుంతలును గుర్తించి మరమ్మతులు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ

# జానపద దినోత్సవ వేడుకలు...

కళల పరిరక్షణకు కృషి చేస్తున్న పలువురికి సత్కారాలు....



రామగుండం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరి సరిగమలు, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో... స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో గురువారం రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జానపద కళల పరిరక్షణకు కృషి చేస్తున్న పలువురిని సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ. జనపదం నుంచి పుట్టిందే జానపదమని, దైనందిన పనిలో శ్రమ, అలసట మర్చిపోవడానికి అలవోకగా.. అశువుగా పాడుకున్న పాటలే జానపద గీతాలుగా రూపొందాయన్నారు. జానపదమే ప్రాణపదమని, నేటి వివిధ కళారూపాలకు జానపదమే మాతృక- మూలమన్నారు. శాస్త్రీయానికి పునాది-మనాది జానపదమేనన్నారు. ఆధునికత, నగరీకరణ పెరిగిపోతున్న నేటి తరుణంలో.. మరుగున పడుతున్న జానపద కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అందుకు పూనుకున్న గోదావరి సరిగమలు, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం నిర్వాహకులు అభినందనీయులన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని, కానీ వారి కళా రూపాల ప్రదర్శనకు రంగస్థలం అనే వేదిక లేకపోవడమే లోటన్నారు. జానపద కళారూపాల పరిరక్షణకు కృషి చేస్తున్న యక్షగాన కళాకారులు సోగాల వెంకటి, డప్పు వాద్య కళాకారులు గాజుల రమేష్, బోనాల నృత్య శిక్షకులు రామిల్ల సర్వేశ్, మేకప్ కళాకారులు తిప్పబత్తిని అంజయ్య, కోలాట శిక్షకులు మేడి తిరుపతి, పోతరాజు విన్యాసాల కళాకారులు ఒడ్డేపల్లి సందీప్ లను కళాకారులు, అతిథుల చేతుల మీదుగా శాలువాలతో ఆత్మీయంగా సన్మానించి, అభినందించారు. గోదావరి సరిగమలు అధ్యక్షులు పిఎస్ అమరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేజిక్ రాజా, దామెర శంకర్, ఇప్టా జాతీయ సమితి నాయకులు కే.స్వామి, చీకటి అంజయ్య, కళాకారులు చంద్రపాల్, మొగరం గట్టయ్య, మేజిక్ హరి, వేముల అశోక్, కుమార్ పటేల్, రమాకాంత్, తిరుమల్, విజయ్ కుమార్, మల్లిక్, గద్దల శశిభూషణ్, ప్రేమ్ కుమార్, భాగ్య, కనకయ్య, డాక్టర్ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు కళాకారులు ఆలపించిన జానపద గేయాలు ఆకట్టుకున్నాయి.

## బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ను ప్రారంభించిన ఎంపీ పుట్ట మహేష్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



బుట్టాయిగూడెం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం లో %దీూచీూ టవర్ ఓపెనింగ్ వేడుకకు ముఖ్యఅతిథిగా ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ , మరియు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ పోలవరం టీడీపీ ఇంచార్జి బోరగం శ్రీను కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి

### -దేశ మిస్సైల్ ఏపీజే అబ్దుల్ కలాం

### -ఘనంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహ ఆవిష్కరణ



రేపల్లె **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ప్రతి ఒక్కరూ కలలు కనండి వాటిని సహకారం చేసుకోవాలని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం నినాదించారని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు శుక్రవారం స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించే రోజునే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ప్రారంభించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు 40 యూనివర్సిటీలు అబ్దుల్ కలాం కు అనేక బిరుదులు ఇచ్చాయన్నారు పద్మశ్రీ, డాక్టర్, వంటి బిరుదులు ఆయనకు వన్నె తెచ్చాయి అన్నారు దేశ మిస్సైల్ గా ఆయన ప్రపంచంలోనే పేరు గడించారన్నారు అటువంటి మహనీయుని విగ్రహం రేపల్లెలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు అబ్దుల్ కలాం జీవితాన్ని ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చూపించారు బాపట్ల పార్లమెంటు సభ్యులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు, గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలోని అన్ని పార్టీలను కూడగట్టి అప్పటి ప్రధానితో చర్చించి ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా నియమించారని ఆ ఘనత మన రాష్ట్రానికే దక్కటం ఎంతో అదృష్టం అన్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముగిద్దీన్ జమీర్ డొక్కు బుజ్జి కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

## అత్యాచార కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి......

### ఎస్ఎఫ్ఐ, సిఐటియు ప్రజా సంఘాల నిరసన




రేపల్లె **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** కోల్ కత్తా లోని ఆర్ జి కార్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ అత్యాచారం హత్య ను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ,సిఐటియు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ ,మానవహారం నిర్వహించి జస్టిస్ ఫర్ మౌమిత, నిందితులను కఠినంగా శిక్షించాలని, సేవ్ గర్ల్స్ సేవ్ ఇండియా, నో సేఫ్టీ నో వర్క్ నినాదాలతో సెంటర్ వద్ద విద్యార్థులు శుక్రవారం నినదించారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు శరత్ మాట్లాడుతూ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం,హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి అసలైన దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు, మహిళ డాక్టర్లకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న చట్టాలు విద్యార్థులకు, వైద్యులకు, వైద్యరంగంలోని ఉద్యోగులకు భద్రత కల్పించడం లేదని వారు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల మహిళల రక్షణ కోసం కఠినమైన చట్టాలు అమలు చేయాలని మహిళలకు భద్రత కల్పించే విధంగా చట్టసభల్లో కొత్త చట్టాలు తీసుకొని రావాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం,పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితులను పట్టుకోని అరెస్టు చేయడం విఫల చెందిందని అక్కడ ఒక మహిళగా ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగుతూ మహిళలకు రక్షణ లేకుండా పోవడం సిగ్గుచేటన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితులను కాపాడే విధంగా కళాశాల ప్రిన్సిపల్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించి సంజయ్ ఘోషను వేరే కళాశాలలో ట్రాన్స్ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వడం ఘటన జరిగిన వాళ్లకి ప్రక్కన రూములు మరమ్మత్తులు చేయడానికి అనుమతి ఇచ్చి పనిచేయడం అక్కడున్న సాక్షాధారాలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు కేసును పక్కదో పట్టించడానికి ప్రయత్నం చేసినట్లుగా ఉంది న్యాయం కోసం ముఖ్యమంత్రి రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలియజేయడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్రంలో మహిళలకు ఏ విధంగా రక్షణ కల్పించగలరని ప్రశ్నించారు సిబిఐ ఎంక్వైరీ తరగతిగతంగా పూర్తిచేసి అసలైన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించకపోతే ఈ ఉద్యమాల్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు విష్ణు నారాయణ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు అహ్మద్ శృతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హెప్సీ రోజా కళాశాల సిబ్బంది సుధారాణి, ఏసేపు రాజు, హేమలత సుమిత్ర, సుజన్ గాంధీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు...

## త్రినేత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ఎంపీ పుట్ట మహేష్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జంగారెడ్డిగూడెం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం త్రినేత్ర మల్టి స్పెషాల్టి హాస్పిటల్ ను క్రిటికల్ కేర్ హాస్పటల్ జంగారెడ్డిగూడెం లో ప్రారంభానికి వచ్చినటువంటి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మరియు పోలవరం టీడీపీ ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ మరియు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి తాగునీటి సరఫరాకు ఓహెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులు. సర్పంచ్ తలసిల శ్రీనివాసరావు



రేపల్లె **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తాగునీరు అందించేందుకు గత ప్రభుత్వం లోనే కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని రాజు కాలువ పంచాయతీ సర్పంచ్ తలశిల శ్రీనివాసరావు తెలియజేశారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మృత్యుంజయ పాలెం చెరువు నుండి లక్ష్మీపురం ఫోర్ హెడ్ ట్యాంకు నీళు వస్తాయని అక్కడ నుండి గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతుందని ఆయన తెలియజేశారు గ్రామస్తులు అందరికీ నీరు అందించడమే తమ ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలియజేశారు

## గ్రామ సభలు గ్రామల అభివృద్ధికి పునాదులు

### తాళ్లూరు ఎన్ఆర్ జిఎస్ గ్రామ సభలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, గండేపల్లి, **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** మునుపెన్నడు లేనివిధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనులు గుర్తింపు కొరకు గ్రామసభలు ఏర్పాటు చేయాలని పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించడం ద్వారా ప్రజలకు పలు అంశాలపై ప్రభుత్వం అవగాహన కల్పిస్తుందని గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకునేల మీరందరూ గ్రామంలో సమస్యలు తెలియజేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామ సభల్లో నుంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యం, పొలాలకు రోడ్లు, రైతులకు పంటలు వేసుకునేందుకు తోడ్పాటు కార్యక్రమాలతో రాబోయే ఆర్థిక సంవత్సరం మీరు సూచించిన పనులు పూర్తిచేసి ప్రభుత్వం మీకు మీ కుటుంబాలకు ఉపాధి పనులు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, సర్పంచ్ శిలామంతుల వీరబాబు, యర్రంశెట్టి బాబ్జి, మాజీ సర్పంచ్ పి. వెంకటేశ్వరరావు, దాపర్తి సీతారామయ్య, కోండ్రు అప్పలరాజు, కుంచే రామకృష్ణ, పోసిన బాబురావు, రామిరెడ్డి, ఎమ్మార్వో, ఎండిఓ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూర్ గద్వాల్ మధ్య బస్సుల సంఖ్య పెంచాలి : ఎస్ఎఫ్ఐ

### మస్తిపురం గ్రామ రహదారిపై ఎస్ఎఫ్ఐ రాస్తారోకో



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఆత్మకూర్, గద్వాల మీదుగా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాఘవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మస్తిపురం రహదారిపై విద్యార్థులతో కలిసి రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె రాఘవ మాట్లాడుతూ ఆత్మకూర్ మీదుగా గద్వాల్ కు బస్సులు లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ ఆరోపించారు. నందిమల్ల కృష్ణంపల్లి ఆర్ ఆర్ సెంటర్ మిట్టనందిమల్ల చంద్రఘడ్ చింతరెడ్డిపల్లి వివిధ గ్రామాలలో ఉన్నటువంటి విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఆర్టీసీ బస్సులు లేక వారి వారి గ్రామాలకు నడుచుకుంటూ వెళుతున్నారని ఆరోపించారు. రోజు ఉదయం సాయంత్రం ఇలాంటి పరిస్థితి వస్తుందని అన్నారు. బస్సులు రాక చాలా మంది విద్యార్థులు చదువులు మానేస్తున్నారని అన్నారు. బస్సులు రాకనే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. ఈ సమస్య అధికారులకు తెలిసినప్పటికీ ఎవరు స్పందించడం లేదని తక్షణమే స్పందించి ఆత్మకూర్ గద్వాల్ కు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలోఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, మండల నాయకులు చరణ్, సందీప్, వినయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తామరాడ, రామచంద్రపురం గ్రామ సభలకు హాజరైన తుమ్మలపల్లి రమేష్



కాకినాడ జిల్లా, కిర్లంపూడి,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒకేసారి 13,326 పంచాయితీలలో గ్రామసభలు ఈరోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి మండలం తామరాడ, రామ చంద్రపురం గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలకు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ తో కలిసి హాజరైన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామసభల నిర్వహణకు తామరాడ గ్రామంలో గ్రామ సభకు హాజరవడం నాకు చాలా ఆనందంగా ఉందని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించడం మంచి కార్యక్రమము అని, ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలు అన్ని గ్రామ సభల ద్వారా చర్చించుకుని ఎస్టిమేట్లు తయారు చేసుకుని పనులు పూర్తి చేస్తామని ఈ ఆర్థిక సంవత్సరంలో అవసరమైన సిసి రోడ్లు, పంట కాలువల పూడిక తీయడం, పొలాలకు వెళ్లే రోడ్లు, అర్హత కలిగిన రైతులకు ఆవుల షెడ్లు, గొర్రెల షెడ్లు, కోడి షెడ్లు 90% సబ్సిడీతో వేయించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యన్న, మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్ , తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రామచంద్రపురం ఎంపీటీసీ బండారు ప్రసాద్,పంచాది నానాజీ, కాయల మణికంత, గోకేడ ప్రసాద్, సత్యం శెట్టి వీర గణేష్, గోకేడ రమణ, పెద్దిరెడ్డి లక్ష్మణ్, గంధం సాల్మన్ రాజ్, రేవూరి శ్రీనివాస్, దత్తయ్య,గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి చెరువులలో పూడికతీత తీయించండి

### ఫిషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ డోమ పిడికి గ్రామసభలో తీర్మానం అందజేత



కాకినాడ జిల్లా, జగ్గంపేట **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ ఆర్ జి ఎస్ గ్రామ సభలు శుక్రవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి డోమ పిడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాట్రావులపల్లి ఫిషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ కి సంబంధించిన లీజుకు తీసుకున్న నాలుగు చెరువులలో ఊర చెరువు, తమ్మయ్య కోనేరు, చోడి చెరువు, కంది కాలువ పూడికతీత తీయించాలని గ్రామసభ అధికారి డోమ పిడికి తీర్మానం కాపీని అందజేసిన కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కాకరపల్లి కామేష్ పాలకవర్గం సభ్యులు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్....





వాంకిడి.**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** శుక్రవారం రోజు వాంకిడి పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రశాంత్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు వాంకిడి మండల కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు అనుమానితంగా కనబడడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద 620 గ్రాముల గంజాయి లభించింది. దానితో వారిని విచారించగా వారు గంజాయిని తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారిని అరెస్ట్ చేయడం జరిగినది. వారి వివరాలు పెంద్రం శ్యామ్ రావు రొంపల్లి, తిర్యాని మండలం బోయ భాస్కర్ గడ్చెంధూర్, మహారాష్ట్ర జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయిని సమూలంగా రూపుమాపటం లో భాగంగా జిల్లాలో ఎవరైనా గంజాయి సాగుచేసిన, రవాణా చేసిన, విక్రయించిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే వారి వివరాలు తెలియజేయాలని, వివరాలు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేశారు.

## జిల్లాలో విస్తృతంగా పర్యటించిన యంపి పుట్టా మహేష్ కుమార్



కొయ్యలగూడెం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా లో విస్తృత పర్యటన కు విచ్చేసిన యంపి పుట్టా మహేష్ కుమార్ కు కొయ్యలగూడెం టుబాకో బోర్డు కార్యాలయం వద్ద వర్జీనియా పోగాకు రైతుసంఘం అధ్యక్షుడు కాకర్ల వివేకానంద నాయకత్వం లో ఘన స్వాగతంపలికారు.అదనపు పంటకు ఫెనాల్టీ భారం లేకుండా చేసి 110 కోట్ల రూపాయల మేర లబ్ది చేకూర్చిన యంపి పుట్టా మహేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ పొగాకు రైతులకు ఇది స్వర్ణయుగం అని,పొగాకు రైతులకు ఎరువులపై సబ్సిడీల గురించి కేంద్ర రసాయన ఎరువుల మంత్రిని కలిసి చెప్పానని త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందన్నారు. తదుపరి జంగారెడ్డి గూడెంలో నూతనంగా నిర్మించిన త్రినేత్ర మల్టీస్పెషాలిటీ క్రిటికల్ కేర్ సెంటర్ ను ప్రారం భించారు. బుట్టాయిగూడెం మంచులవారి గూడెం లో ఏలూరు జిల్లా టెలికం ఎడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గా ఉన్న యంపీ పుట్టా మహేష్ కుమార్ టవర్ ను ప్రారంభించారు. యంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయి నెట్వర్క్ సేవలు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు



.దీనివలన గ్రామీణ ప్రాంత ప్రజలకు లబ్దిచేకూరుతుందన్నారు.బుట్టాయిగూడెం మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందని,త్వరలోనే రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. ఆదివారం 25వ తారీఖు నుండి ఏలూరు లో ఆగే వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో యంఎల్ఎ చిర్రి బాలరాజు,ఏజన్సీ టైగర్ కరాటం రాంబాబు,మాజీ యంఎల్ఎ ఘంటా మురళీరామకృష్ణ ,టిడిపి పోలవరం ఇన్ ఛార్జి బొరగం శ్రీనివాస్, ఎఎమ్సీ మాజీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వర రావు,జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,యంపిపీ కారం శాంతికుమారి యంపిడీవో వేణుగోపాలరెడ్డి, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు ఇట్లు ఎలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి కార్యాలయం. ఏలూరు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అందరు కవర్ చేయగలరని మనవి.

## జగ్గంపేట, రామవరం, గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు గ్రామసభలు

### పథకాన్ని పారదర్శకంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయడం ద్వారా రైతులకు, ప్రజలకు ఎంతో మేలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** జగ్గంపేట, రామవరం గ్రామలలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించిన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఈ గ్రామ సభల ద్వారా గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు గుర్తించి ఎనర్జీఎస్ ద్వారా పనులు చేపట్టాలని ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఈ పథకాన్ని అనుసంధానం చేయడం ద్వారా మరింత సమర్థవంతంగా పనులు జరిగి రైతులకు మేలు జరుగుతుందని ముఖ్యంగా గ్రామాల్లో చెరువులు, పచ్చదనం పెంపొందించడానికి నర్సరీలు, సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, ఇలా మొదలగు పనులు పారదర్శకంగా ప్రణాళిక బద్ధంగా చేసి ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 2024, 2025 ఆర్థిక సంవత్సరంలో పనుల గుర్తింపుకు ఈ గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, సర్పంచులు బచ్చల నాగరత్నం, వత్సవాయి సత్యనారాయణ రాజు, ఎంపీటీసీ దొడ్డ శ్రీను వేములకొండ జోగారావు, మండపాక చిట్టిబాబు, మండపాక చిన్న, బచ్చల సుధీర్, ఎంపీడీవో, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం -రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రేపల్లె నియోజకవర్గం నగరం మండలంలోని దూళిపూడి గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు 30 పడకల వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి గ్రామాలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ సంబంధింత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలకు ఇవ్వవలసిన నిధులను ఇవ్వకుండా వాటిని దారి మళ్లించారు గ్రామాలు అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు సంపద సృష్టించి అభివృద్ధి చేయటం నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలిఅన్నారు సోషల్ ఆడిట్ పకడ్బందీగా చేపడతాము ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ శాఖలైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చిచేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ జిల్లా కలెక్టర్ జి వెంకట మురళి ఆయా శాఖల అధికారులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్ వర్సిటీకు ప్రతిష్టాత్మక అబెట్ అక్రిడిటేషన్ .




పొన్నూరు ఆగస్టు 23 జనం రిపోర్టర్ :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ప్రతిష్టాత్మక యూఎస్ఏ బేస్డ్ అబెట్ (అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ) అక్రిడిటేషన్ లభించిందని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేవలం 12 యూనివర్సిటీలకు మాత్రమే అబెట్ అక్రిడిటేషన్ ఉందని, అందులో విజ్ఞాన్స్ యూనివర్సిటీ కూడా ఒకటని తెలియజేసారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అబెట్ అక్రిడిటేషన్‌ను సాధించిన మొట్ట మొదటి యూనివర్సిటీగా విజ్ఞాన్ నిలిచిందన్నారు. యూనివర్సిటీలోని 5 బ్రాంచ్‌లకు (సీఎస్ఈ, ఈఈఈ, ఈసీఈ, మెకానికల్, బయోటెక్నాలజీ) అబెట్ అక్రిడిటేషన్ 6 సంవత్సరాల పాటు లభించిందని వెల్లడించారు. అమెరికా నుంచి వచ్చిన 10 మంది సభ్యులతో కూడిన తనిఖీ బృందం యూనివర్సిటీలో మూడు రోజుల పాటు తనిఖీ నిర్వహించి అక్రిడిటేషన్‌ను అందించిందన్నారు. అబెట్ అక్రిడిటేషన్ వలనవిదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతాయని తెలియజేసారు. వీటితో పాటు విదేశాలలో ఉన్న యూనివర్సిటీలతో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్స్, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. అబెట్ అక్రిడిటేషన్ ఉన్న యూనివర్సిటీలకు ఎప్పటికప్పుడు సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో పాటు కంటిన్యూస్ ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని పేర్కొన్నారు. యూఎస్ఏ బేస్డ్ అబెట్ అక్రిడిటేషన్ పొందడంలో కృషి చేసిన ఐక్యూఏసీ సిబ్బందిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు ప్రత్యేకంగా అభినందించారు.

# తీర ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు

## 23 ఆర్ పి ఎల్ 01 ఇంద్ర బస్సులను ప్రారంభిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె ఆగస్టు 23 జనం రిపోర్టర్ : తీర ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోకు నూతనంగా వచ్చిన రెండు ఇంద్ర బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ఆర్టిసి డిపోకు నూతన బస్సులను పరిచయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకిదే అన్నారు. గతంలో 2016లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే రెండు బస్సులను తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం వచ్చిన రెండు బస్సులకు తోడు మరో ఐదు బస్సులు త్వరలో డిపోకు రానున్నట్లు చెప్పారు. అయితే తీర ప్రాంత గ్రామాలలో గత పాలకులు రోడ్లపై దృష్టి సారించకపోవడంతో రవాణా వ్యవస్థ కుదేలైందని ఆరోపించారు.



నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించి రోడ్డు రవాణా వ్యవస్థలను నాశనం చేశారని విమర్శించారు. ఆర్ అండ్ బీ రహదారులతో పాటు, గ్రామీణ ప్రాంత రహదారులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి రూ .1450 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చెందుతుందన్నారు. దారి తప్పిన గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని చెప్పారు కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఆర్డిఓ హేలా షారోన్, ఆర్టీసీ డిఎం రాజశేఖర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నారాయణలో మాక్ క్యాబినెట్

## మాక్ ఎన్నికల్లో గెలిచిన విద్యార్థులను అభినందిన



రేపల్లె ఆగస్టు 23 జనం రిపోర్టర్ : విద్యార్థుల్లో ప్రజాస్వామ్య ఎన్నికల పట్ల అవగాహన కల్పించేందుకు మాకు ఎన్నికలు నిర్వహించినట్లు నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి సత్య ప్రసాద్ చెప్పారు .శుక్రవారం పాఠశాలలో మాక్ ఎన్నికలు, క్యాబినెట్ విధివిధానాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రజాస్వామ్య భావన పెంపొందించుకోవాలని ప్రజాస్వామ్యం పట్ల గౌరవాన్ని కలిగి ఉండే విధంగా ఈ ఎన్నికలు దోహదపడతాయని చెప్పారు. మాకు ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను స్కూల్ పీస్ కమిటీ మెంబర్లుగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అవలంబించుకోవాలని విద్యార్థులు నాయకత్వం అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వరరావు కోఆర్డినేటర్ బేబీ రాణి ప్రిన్సిపల్ అంబటి సత్య ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వృత్తి ప్రమాదంలో మరణించిన గౌడ గీతా కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తెలంగాణ గౌడ సంఘం నాయకులు



హసన్ పర్తి మండలం ఆగస్టు 23 జనం రిపోర్టర్ : హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో ఐదు రోజుల క్రితం వృత్తి ప్రమాదంలో మరణించిన జనగాని సదానందం గౌడ్ కుటుంబానికి ఈరోజు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ ఆధ్వర్యంలోని తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపి గౌడ్ నాయకత్వం లో తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం స్టేట్ జాయింట్ సెక్రెటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి పల్లె రాజు గౌడ్ , జిల్లా నాయకులు చిర్ర వెంకట స్వామి గౌడ్, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, మార్క రవీందర్ గౌడ్, కూనూరు కుమారస్వామి గౌడ్, జయగిరి గ్రామ సొసైటీ అధ్యక్షులు పంజాల సాంబరాజు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మోటపోతుల రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి కొత్తకొండ సుభాష్ గౌడ్ , తాళ్లపల్లివిద్యాసాగర్ గౌడ్ ,బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్, తాళ్లపల్లి చిరంజీవి గౌడ్, తాళ్ల పెల్లి బాలకృష్ణ గౌడ్, బత్తిని సుమన్ గౌడ్, కొత్తకొండ కృష్ణంరాజు గౌడ్ తాళ్ల పెల్లి వన రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# పురుషోత్తపట్నం మరియు గుండాల గ్రామ పంచాయతీలోని గ్రామసభల్లో పాల్గొన్న గుండాల ఎంపిటిసి



ఎటపాక ఆగస్టు 23 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ సచివాలయ పరిధిలోని గుండాల కాలనీ మరియు పురుషోత్తపట్నంలో ఈరోజు జరిగిన గ్రామసభల్లో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వందరోజుల వేతన ఉపాధి, మరియు పనిచేసిన 15 రోజుల్లోపు వేతనాలు చెల్లింపు,స్త్రీ పురుషులకు సమాన వేతనం, పని కోరిన 15 రోజుల్లో పని పొందే హక్కు, పని కోరిన 15 రోజుల్లోపు పని కల్పించినట్లయితే, పని కోరిన తేదీ నుంచి నిరుద్యోగ భృతి పొందే హక్కు, చేసిన పని కొలతలు ఆధారంగా వేతనాలు చెల్లింపు,పనిచేసే ప్రదేశంలో కూలీలకు గాయాలైనట్లయితే, చికిత్స ఖర్చు ప్రభుత్వం నుంచి రాబట్టుకునే హక్కు ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా సీసీ రోడ్లు, సిసి డ్రైన్లు, ఇవి మాత్రమే కాకుండా వ్యవసాయ అనుబంధ పనులు,నీటి సంరక్షణ పనులు,మౌలిక సదుపాయాల కల్పనా పనులు,వ్యక్తిగత లబ్ధినిచ్చే పనులు,వీటన్నింటి మీద కూడా గ్రామ సభలో మాట్లాడటం జరిగింది. ప్రజల నుంచి వచ్చినటువంటి వినతులన్నీటిని కూడా,స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి,ఉప సర్పంచ్ తోట శశికుమార్ రావి మాధవరావు, చేకూరి వెంకట రమేష్ ,పంచాయతీ సెక్రటరీలు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, మరియు సచివాలయ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ పద్మ, మరియు స్థానిక వార్డు మెంబర్లు,రాజకీయ నాయకులు,మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా సీసీ రోడ్లు, సిసి డ్రైన్లు, ఇవి మాత్రమే కాకుండా వ్యవసాయ అనుబంధ పనులు,నీటి సంరక్షణ పనులు,మౌలిక సదుపాయాల కల్పనా పనులు,వ్యక్తిగత లబ్ధినిచ్చే పనులు,వీటన్నింటి మీద కూడా గ్రామ సభలో మాట్లాడటం జరిగింది. ప్రజల నుంచి వచ్చినటువంటి వినతులన్నీటిని కూడా,స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి,ఉప సర్పంచ్ తోట శశికుమార్ రావి మాధవరావు, చేకూరి వెంకట రమేష్ ,పంచాయతీ సెక్రటరీలు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, మరియు సచివాలయ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ పద్మ, మరియు స్థానిక వార్డు మెంబర్లు,రాజకీయ నాయకులు,మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఆగమైన ఆటో డ్రైవర్ బతుకులు




హసన్ పర్తి మండలం ఆగస్టు 23 జనం రిపోర్టర్ : అనంతసాగర్ ఎస్సార్ కాలేజ్ ఆటో యూనియన్ రాష్ట్ర ప్రభుత్వం (మహాలక్ష్మి)ఉచిత బస్సు అనే స్కీముని తీసుకురావడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఆలోచించి ఈ పథకాన్ని పెట్టారు ప్రభుత్వం ఫిబ్రవరి 9న ఆటో డ్రైవర్లకు 12000/రూపాయలు ప్రకటించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు సుమారుగా 6 లక్షల మంది ఆటో కార్మికులు ఉండగా మరి అందులో కొంతమంది సొంత ఆటోలు కొంతమంది కిరాయి ఆటోలు నడుపుకుంటూ జీవనం. వెళ్లబుచ్చుతున్నారు అదే సమయంలో ప్రభుత్వం సమావేశాల్లో ఆటో డ్రైవర్ల కోసం చర్చించకపోవడం సోచనీయం ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్ల అన్నంలో మట్టిబోసిన విధంగా ఉన్నదని ఏఐటీయూసీ ఎస్సార్ ఆటో యూనియన్ ఆర్గనైజర్ పున్నం నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు అదే సమయంలో ఆటో డ్రైవర్స్ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిశీలించి కనీసం నెలకు 20వేల రూపాయలుగా ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తున రు ప్రభుత్వం ఆలోచించి ఒక నిర్ణయాన్ని తెలుపకపోతే రానున్న రోజుల్లో కచ్చితంగా ధర్నాలు రాస్తారోకోలు చేయవలసి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఆటో యూనియన్ నాయకులు సాన బోయిన ఏడుకొండలు రాపోలు శ్రీనివాస్,ఓ ల్లెపు రాములు, రేనుకుంట్ల చిరంజీవి, బాడిష వెంకటేశ్వర్లు, దాసరపు రాజమౌళి, బాదిన పురం సంపత్, పాల్గొన్నారు

# స్వర్ణ గ్రామ పంచాయతీలే లక్ష్యం ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరుఆగస్టు 23 జనం రిపోర్టర్ : రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామంలో జరిగిన గ్రామ సభలో శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ మౌలిక సదుపాయాలు, నీటి సంరక్షణ - 49 రకాల పనులు, వ్యవసాయ అనుబంధ పనులు - 38 రకాల పనులు మొత్తం 87 రకాల పనులు ,వేతనాలకు రూ.4500 కోట్లు నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారని ధూళిపాళ్ల అన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసి సర్పంచులకు అధికార హోదా ఇవ్వకుండా అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించిందని గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచులకు అధికార హోదా కల్పించి పంచాయితీలకు నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో చేబ్రోలు గ్రామం లో పర్యటించగా ప్రజలు మురుగునీటి ,త్రాగునీటి,రోడ్డు సమస్యలు మా దృష్టి కి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యలను వీలైనంత త్వరగా తీర్చడానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చామన్నారు. అలాగే మండలంలోని 13 గ్రామాలలోని మౌలిక సదుపాయాలను తీర్చడమే లక్ష్యంతో పని చేస్తామని తెలియజేశారు. ఈ గ్రామ సభ ద్వారా ప్రజలు ఉపాధి హామీ పనులు అందరికీ సమానంగా పని కల్పించడం లేదని నా దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే అధికారులను ఉపాధి హామీ లబ్దిదారులకు 100 రోజులు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేబ్రోలు గ్రామంను అభివృద్ధి పథంలో నడిపించడానికి మొదటి దశగా 45లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు , జనసేన పార్టీ అధ్యక్షులు చందు శ్రీరాములు ,తెలుగుదేశం - జనసేన - బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొనినారు.

# గద్దర్ పేరిట అవార్డులు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసిన గాజుల గోవర్ధన్



హసన్ పర్తి మండలం ఆగస్టు 23 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన ఆటపాటలతో తెలంగాణ యాస భాషతో యావత్తు తెలంగాణ నాలుకోట్ల ప్రజల గుండెల్లో నిలిచిన మహా ప్రజాగాయకుడు యుద్ధ నౌక అమరజీవి జి వి గద్దర్ పేరుతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రకటించిన సందర్భంగా ,వివిధ రకాల మేధావులతో కమిటీ వేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రాష్ట్ర మంత్రీ వర్గంకు గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారం కు చెందిన ప్రజా నౌక గద్దర్ తో ఉద్యమంలో గాజుల గోవర్ధన్ కృతజ్ఞతలు,ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

# ఘనంగా శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



ఎటపాక ఆగస్టు 23 జనం రిపోర్టర్ :ఎటపాక మండల పరిదిలోని శ్రీ ఆదిత్య పాఠశాల తోటపల్లి లో సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు,ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి సంఘసంస్కర్త ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రకాశం పంతులు వారి జీవితాన్ని స్ఫూర్తి గా తీసుకోని ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఊపాధ్యాయులు చైతన్య ఎస్.కె ఖాసీం,కృష్ణ,సత్య మల్లికా,మరియు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సిటీ కేబుల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు ఆగస్టు 23 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం తహసిల్దార్ కార్యాలయం ఎదురు శుక్రవారం నూతన సిటీ కేబుల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ప్రత్యేక పూజలు అనంతరం ప్రారంభించి మాట్లాడుతూ ప్రేక్షకులకు వినోదం, విజ్ఞానం అందించటమే కాకుండా వార్త సమాచారం చెరవేయటంలో సిటీ కేబుల్ కీలక పాత్ర వహించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన ప్రసారాలను అందించి దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిటీ కేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి పథకాలతో గ్రామాలు మరింత అభివృద్ధి

## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్,



మొగల్తూరు, ఆగస్టు 23 జనం రిపోర్టర్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మొగల్తూరు పంచాయతీ పరిధిలో గత ఏడాది ఏప్రియల్ నుండి ఇప్పటి వరకూ పూర్తి చేసిన 36 పనుల వివరా లను, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. మొగల్తూరు సమస్యలపై తనకు అవగాహన ఉందని డ్రెయినేజీ, ప్రధాన రహదారి నిర్మాణంతో ఏర్పడ్డ ఇబ్బందులు, మురుగుకాలువ ప్రక్షాళన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. గ్రామ సభలో నూతనంగా ప్రతిపాదించిన పనులను ఆమోదించారు. ఈసందర్భంగా మొగల్తూరు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సర్పంచ్ పడవల మేరీ, వార్డు సభ్యులు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ విద్యాపతి, ట్రాన్స్కో ఏడిఈ ఓంకార్, ఎంపీడీవో బాబ్జిరాజు, నాయకులు గుబ్బల నాగరాజు, మామిడి శెట్టి సత్యనారాయణ, పడవల సత్యనారాయణ, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, నిప్పులేటి తారక రామారావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

# సెయింట్ ఆన్స్ విద్యార్థులకు ఫైనాన్షియల్ మార్కెట్ పై అవగాహన




వేటపాలెం, ఆగస్టు 23 జనం రిపోర్టర్ : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాల విద్యార్థులకు ఫైనాన్షియల్ మార్కెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృ ష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఫైనాన్షియల్ మార్కెట్ పై అవగాహన కలిగి ఉండాలని, స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు సరైన సమయంలో ఎలా నమోదు చేసి అధిక రాబడులు పొందాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ చీరాల స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యం.సీ.ఎక్స్ నుండి ఎం సాంబశివరావు పాల్గొన్నారు. ఆయనను ప్రిన్సిపల్ దృశ్యాలువతో సత్కరించారని తెలిపారు. అనంతరం ఏం సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశంలో ఫైనాన్షియల్ మార్కెట్ పరిధి చాలా పెద్దదని దీని ద్వారా ప్రభుత్వానికి టాక్స్ ల రూపంలో ఆదాయం సమకూర్తుందని తెలిపారు. స్టాక్ మార్కెట్లో ఎంతోమందికి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అందువల్ల ఎంబీఏ విద్యార్థులకు స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. షేర్ మార్కెట్లో ఇన్వెస్టర్స్, స్పెక్యులేటర్స్, హెడ్జర్స్, ఆర్బి ట్రేడర్స్ గురించి తెలిపి ఎన్.ఐ.ఎస్.ఎం సర్టిఫికెట్ వల్ల కలిగే ఉపయోగాలు గూర్చి తెలిపారు. కార్యక్రమంలో ఎంబీఏ అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# టంగుటూరి ప్రకాశం పంతులు 152 జయంతి. కందుల వేణు వర్ధన్ .



పొన్నూరు ఆగస్టు 23 జనం రిపోర్టర్ : భారతదేశ స్వాతంత్ర సమర యోధుడు ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 152 జయంతి ని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెనాలి మరిస్ పేట ఆయన నివాసం వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగస్ట్ 23న ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ గోపాల కృష్ణయ్య గార్ల దంపతులకు జన్మించారు. టంగుటూరి ఊరు పేరు మీదే ఇంటి పేరు స్థిరపడింది టంగుటూరి ప్రకాశం పంతులు రంగస్థల నటుడు,న్యాయవాది పాత్రికేయులు టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగానికైనా సాహసానికైనా పెట్టింది పేరు 1899 లో టంగుటూరి ప్రకాశం పంతులు రాజమండ్రి పురపాలక సంఘం కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు 1921 ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు 1921 అక్టోబర్ 29న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించారు 1928 లో మద్రాసు లో సైమన్ కమిషను బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని తుపాకి కి ఎదురు నిలిచి కాల్చుమని సవాలు చేసిన ధైర్యమైనా వ్యక్తి ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్ర కేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారు. 1937 లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినప్పుడు రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవిన్యూ మంత్రి గా పని చేసారు 1941 లో యుద్ధ ప్రయత్నాలకు వ్యతిరేకముగా వ్యక్తిగత సత్యాగ్రహం చేసిన ప్రముఖ దక్షిణ భారతదేశం నాయకులలో టంగుటూరి ప్రకాశం పంతులు ప్రథముడు 1946 లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై 13 నెలల పాటు ఆ పదవిలో కోనసాగారు టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా అక్టోబర్ 01, 1953 నుండి నవంబర్ 15,1954 వరకు 1 సంవత్సరం పని చేశారు. ఇంతటి మహనీయుని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్మరించుకోవాలి అనీ కందుల వేణు వర్ధన్ కోనియాడారు.

# గ్రామాలు అభివృద్ధికి వచ్చేందుకు గ్రామ సభలు




రేపల్లె ఆగస్టు 23 జనం రిపోర్టర్ : గ్రామాలు అభివృద్ధిపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామసభలు ఏర్పాటు చేసిందని తాసిల్దార్ శ్రీనివాసరావు తెలియజేశారు శుక్రవారం మండలంలోని పేటేరు గ్రామంలో గ్రామ సభ జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి చేసేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తరపున ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్రామాల్లో గ్రామసభల ద్వారా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేయవలసిన పనులను గుర్తించి ఆ పనులు నిబద్ధత ప్రకారం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఎటువంటి అవకతవతలు జరగకుండా పనులను నిర్వహించేలా సంబంధిత సిబ్బంది పనిచేయాలన్నారు నిబంధనల ప్రకారం పనులు చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనపర్తి వసుమతి కార్యదర్శి పుష్పకుమారి సిబ్బంది పాల్గొన్నారు

# మొగల్తూరు లో భారీ వర్షం.

## మొగల్తూరు గొల్లగూడెం-వెంప రహదారిపై నిలిచిన వర్షం నీరు.



మొగల్తూరు,ఆగస్టు 23 జనం రిపోర్టర్ : నిన్నటి వరకూ వేసవిని తలపించేలా ఎండలు, ఉక్కబోతతో అల్లాడిన ప్రజలు గురువారం రాత్రి నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకూ కురిసిన వర్షంతో సెదతీరారు. గత రాత్రి నుండి సుమారు 30.6 మిల్లీ మీటర్ల వర్షం కురవడంతో గ్రామంలోని పల్లపు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారికిరువైపులా నీరు నిలిచిపోయింది. మొగల్తూరు గొల్లగూడెం, ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్ళే రహదారులలో వర్షం నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడ్డారు. చేలల్లో వర్షం నీరు నిలిచిపోవ డంతో ముంపు నీరు లాగక వేలు వర్గం నీటితో మునిగిపోయాయి. మొగల్తూరు ఉన్నత పాఠశాలలో వ ర్షం నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలకు విద్యార్థులు వెళ్ళే సమయంలో వర్షం కురవడంతో మరింత ఇబ్బందులు పడ్డారు.

# వ్యక్తి ఆత్మహత్యపై కేసు నమోదు.

మొగల్తూరు,ఆగస్టు 23 జనం రిపోర్టర్ :కుటుంబ కలహాలతో వ్యసనాలకు బానిసై ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మొగల్తూరు ఎస్ఐ జి.వాసు కథనం ప్రకారం మండలంలోని కెపిపాలెం నార్త్ గ్రామానికి చెందిన కారేపల్లి కిరణ్ (32) మద్యానికి బానిసగా మారి భార్యతో తరచూ గొడవలు పడుతున్నాడు. ఈనేపద్యంలో గురువారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. భార్య భర్త మద్య వివాదాలు తలెత్తడంతో ఇంటి నుండి బయటకు వెళ్ళిన కిరణ్ మామిడి చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుని భార్య చిన్నారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా ప్రకాశం జయంతి వేడుకలు.



మొగల్తూరు,ఆగస్టు 23 జనం రిపోర్టర్ :ఆంధ్రకేసరి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు మొగల్తూరు, ముత్యాలపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరి గిన కార్యక్రమంలో ప్రకాశం చిత్ర పటానికి ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ముత్యాలపల్లి ఉన్నత పాఠశాలలో ఆరోగ్య వర్షిణీ సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సమర పోరాటంలో ప్రకాశం చేసిన కృషిని, ఆయన జీవిత చరిత్రను వక్తలు వివరించారు.

## జనగామ స్వప్నను కులం పేరుతో తిట్టి,కొట్టిన ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లయ్య పై చర్యలు తీసుకోండి....

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే పూనమనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి నీ కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం....



రామగుండం ఆగస్టు 23 జనం రిపోర్టర్ :దళిత మహిళా సింగరేణి కార్మికురాలు జనగామ స్వప్నను కులం పేరుతో తిట్టి, కొట్టిన మడ్డి ఎల్లయ్య పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం వరంగల్ జిల్లాలో జరుగుతున్న సిపిఐ మహాసభల్లో జాతీయ నాయకులను రాష్ట్ర నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ కోఆర్డినేటర్, ఎస్ వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ సూచన వరకు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి తరాల సందీప్, నాయకత్వంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ని కలిసి, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని తిలక్ నగర్ లో నివాసం ఉండే ఎస్సీ కులానికి చెందిన జనగామ స్వప్న సింగరేణి కార్మికురాలుగా ఆర్ జీ,వన్ డివిజన్లో పనిచేస్తుందని ఆమెను తిలక్ నగర్ నుండి ప్లాను ప్రకారం బస్టాండ్ కాలనీకి తీసుకొని వెళ్లి బస్టాండ్ కాలనీలో తన ఇంటి వద్ద ఏఐటీయూసీ, సెంట్రల్ కమిటీ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, సిపిఐ సీనియర్



నాయకులు మడ్డి ఎల్లయ్య, అతని కొడుకు అతని అనుచరులు, అర్ధరాత్రి జనగామ స్వప్నను ఎస్సీ కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టి అత్యాయత్నం చేశారని సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ దృష్టికి సిపిఐ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు దృష్టికి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుచాడ వెంకటరెడ్డి దృష్టికి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యేసు రత్నం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, దళిత అణగారిన వర్గాలకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు అండగా ఉండాల్సిన సిపిఐ ఏఐటీయూసీ దళిత వర్గాలకు కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని, కొంతమంది నాయకుల వల్ల ఏఐటీయూసీ సిపిఐ అభాసు పాలు అవుతుందని, మడ్డి ఎల్లయ్య లాంటి వారి వల్ల పార్టీకి ఏఐటియుసికి నష్టమే గాని ఎలాంటి ఉపయోగం లేదని జాతీయ రాష్ట్ర నాయకత్వం కు ఇచ్చిన లేఖలు పేర్కొన్నారు. ఎన్ని తప్పులు చేసినా పొరపాట్లు,చేసిన, మడ్డి ఎల్లయ్యను ఏఐటీయూసీ కేంద్ర కమిటీ అధ్యక్షులు,వాసిరెడ్డి సీతారామయ్య కాపాడుతున్నారని జాతీయ నాయకులకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. మడ్డి ఎల్లయ్య పై తక్షణమే చర్యలు తీసుకొని దళిత సింగరేణి మహిళా కార్మికురాలికి న్యాయం చేయాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. సిపిఐ జాతీయ రాష్ట్ర నాయకులను కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరాల సందీప్ తో పాటు జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మహిళా కార్మికులపై వేధింపులు ఇకపై కొనసాగవు....

### -సింగరేణి సిఎండి బలరాం నాయక్.....



రామగుండం ఆగస్టు 23 జనం రిపోర్టర్ : సింగరేణిలో పనిచేస్తున్న మహిళా కార్మికులపై అంతర్గతంగా జరుగుతున్న సెక్సువల్ వేధింపులను అరికట్టేందుకు సీఎం డి బలరాం నాయక్ శుక్రవారం రోజు ఒక సర్కులేరు విడుదల చేశారు మహిళా కార్మికులు తమపై అంతర్గతంగా వేధింపులకు గురి చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి అన్ని ఏరియాలలో జిఎంలు అంతర్గత కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేసి వారి పేర్లు ఫోన్ నెంబర్లు అన్ని గనులపై నోటీసు బోర్డులు పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన

-వాటికనుగుణంగానే గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు

-గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా గ్రామ సభల నిర్వహణ

-సానుకూల వాతావరణంలో ఊరు బాగుకు సమష్టి కృషి

-క్రమశిక్షణతో నిధులు, ఇతర వనరుల సద్వినియోగం

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఆగస్టు 23 జనం రిపోర్టర్ : గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామసభలు నిర్వహిస్తోందని.. విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన జరుగుతుందని కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. స్వర్ణ గ్రామ పంచాయతీలు లక్ష్యంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు జరగ్గా ఎన్టీఆర్ జిల్లాలోనూ విజయవంతంగా జరిగాయి. ఇబ్రహీంపట్నం మండలం, జూపూడి గ్రామపంచాయతీతో పాటు జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామ సభలకు స్థానిక శాసనసభ్యులతో కలిసి కలెక్టర్ సృజన హాజరయ్యారు. జూపూడిలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్తో కలిసి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి గ్రామసభను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళిక (వీడీపీ)తో పాటు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు గుర్తించిన పనుల ఆమోదానికి సభలో చర్చ జరిగింది. ఇంతవరకు చేపట్టిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులను కూడా అధికారులు గ్రామ ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ పథకం వేతనదారుల హక్కులను తెలియజేశారు. జాబ్ కార్డు పొందే హక్కుతో పాటు పనికోరిన 15 రోజుల్లో పని పొందే హక్కు, ప్రణాళిక రూపొందించి, పనుల జాబితా తయారు చేసే హక్కు, చేసిన పని కొలతల ఆధారంగా వేతనాల చెల్లింపు తదితరాలను క్షుణ్ణంగా వివరించారు. ఏయే రకాల పనులు చేపట్టవచ్చనే దాన్నీ తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల హక్కులు, రాజీలేని అంశాలు, ఉపాధి హామీలో చేపట్టే పనులు, సామాజిక తనిఖీ ప్రాధాన్యత తదితర విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి, తద్వారా నాణ్యమైన పనుల ప్రణాళికలు రూపొందించేందుకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందన్నారు. నాలుగు గోడల మధ్య కాకుండా సానుకూల వాతావరణంలో ప్రజా భాగస్వామ్యంతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక అనేది ప్రజలందరి భాగస్వామ్యంతో జరగాలి అనే ఉద్దేశంతో ఈ సభలను ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. కుళాయి కనెక్షన్లు, మరుగుదొడ్డి సుదపాయం వంటి వ్యక్తిగతంగా కుటుంబాలకు మేలుచూకూర్చే పనులు, మురుగునీటి వ్యవస్థల నిర్వహణ, సిమెంటు రహదారులు, ఘన వ్యర్థాల నిర్వహణ, మండల కేంద్రాలకు అనుసంధాన రహదారుల నిర్మాణం వంటి ఉమ్మడి లబ్ధిని చేకూర్చే పనులు వంటివి చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనకూ ఈ గ్రామసభలు వేదికలుగా నిలుస్తాయన్నారు. మౌలిక వసతుల పరంగా ప్రస్తుతం గ్రామంలో ఏమేమి ఉన్నాయి? భవిష్యత్తు అవసరాల కోసం ఏమికావాలి? అని తెలుసుకోవడం కోసం, నాలుగైదు సంవత్సరాల్లో ఏం చేయాలనే దానిపై ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందించుకునేందుకు ఈ గ్రామసభలు దోహదం చేస్తాయన్నారు. నిధులను, ఇతర వనరులను క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ సృజన అన్నారు.దశల వారీగా అన్ని గ్రామాలూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి: శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో వారి దార్శనికతకు అనుగుణంగా గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా గ్రామసభలను పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని.. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని గ్రామాలూ, తమ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరం నియోజకవర్గానికి రూ. 22.50 కోట్లు కేటాయించడం జరిగిందని, ఒక్కో మండలానికి రూ. 5 కోట్లు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. గ్రామాలకు అవసరమయ్యే సీసీ రోడ్లు, డ్రెయిన్లు వంటి అభివృద్ధి పనులను ముందుకుతీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని.. 2024-29లో దశల వారీగా పనులను పూర్తిచేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరం మేరకు డీఎంఎఫ్, సీఎస్ఆర్ తదితర నిధుల సహకారంతోనూ మరిన్ని పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇతర నిధులను ప్రజా భాగస్వామ్యంతో సమర్థవంతంగా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. జూపూడిలో నిర్వహించిన గ్రామసభలో రూ. 55 లక్షల విలువైన ఆరు మెటీరియల్ కాంపొనెంట్ పనులకు, రూ. 38.53 లక్షల విలువైన 119 లేబర్ కాంపొనెంట్ పనులకు ఆమోదం లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ సభలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, గ్రామ సర్పంచ్ కె.దేవమాత, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, డీపీవో ఎన్వీ శివప్రసాద్ యాదవ్, స్థానిక నేతలు, ప్రజలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.



అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అభివృద్ధి పనులు: శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలో జరిగిన గ్రామసభలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నిధులు పక్కదారి పట్టే పరిస్థితి లేకుండా ప్రజాభీష్టం మేరకు, ఎక్కువ మంది ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించి, ప్రణాళికాయుతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో ఉపాధి హామీ పథకం వల్ల ఎంతో మేలు జరుగుతోందని.. ఉపాధి లభిస్తోందని.. అదే విధంగా మెటీరియల్ కాంపొనెంట్తో రోడ్లు, డ్రెయిన్లు వంటి మంచి ప్రజోపయోగ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలు గ్రామసభల ద్వారా తమ అభిప్రాయాలను నేరుగా తెలియజేసేందుకు వీలుంటుందని.. ఆయా అంశాలపై గ్రామసభల్లో చర్చించి, తీర్మానాలు చేసేందుకు అవకాశముంటుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పిలుపునిచ్చారు. చిల్లకల్లు గ్రామసభలో రూ. 70 లక్షల విలువైన మెటీరియల్ పనులు, రూ. 26.15 లక్షల విలువైన లేబర్ కాంపొనెంట్ పనులకు గ్రామసభ ఆమోదం తెలిపింది. ఈ గ్రామసభలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, డీపీవో ఎన్వీ శివప్రసాద్ యాదవ్, ఆర్డీవో ఎ.రవీంద్రరావు, ప్రత్యేక అధికారి జి.మహేశ్వరరావు, స్థానిక నేతలు, ప్రజలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లావారి ద్వారా జారీ)

# జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయములో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం..

### తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 23 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృతకలెక్టర్ కార్యాలయ సముదాయంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పరిగి, తాండూరు, చేవెళ్ల శాసనసభ్యులు టి రాంమోహన్ రెడ్డి, బి మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, ఎమ్మెల్సీపట్నం మహేందర్ రెడ్డి. పాల్గొన్న వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ పురపాలక సంఘం చైర్మన్లు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్లు లింగా నాయక్, సుదీర్ ఉన్నతాధికారులు, జిల్లా శాఖల అధికారులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ అధికారులతో సమీక్షలో.. మనిషికి రెండు కళ్ళు ఎలానో ప్రజాస్వామ్యానికి ప్రజాప్రతినిధులు, అధికారులు రెండు కళ్ళ లాంటి వారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత అధికార వ్యవస్థది. ఫీల్డ్ లో పనిచేసే అధికారులు సమర్థవంతంగా పనిచేస్తే ప్రభుత్వ పథకాలు వంద శాతం విజయవంతం అవుతాయి. ముఖ్యంగా ఏదైనా అభివృద్ధి పథకం రోడ్లు, బిల్డింగ్ లు, మంచినీటి సరఫరా వ్యవస్థ లు, ఏదైనా కానివ్వండి అంచనాలను సరిగ్గా రూపొందించాలి. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి, పెద్ద మొత్తంలో నిధులను కేటాయించింది. అర్హులైన లబ్ధిదారుల అందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి.ఈ విషయంలో మీకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే స్థానిక ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవాలి. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన లక్ష్యాలపై తరువాత సమావేశంలో సమీక్ష ఉంటుంది. ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలి. సమావేశానికి పూర్తి స్థాయి సమాచారంతో రావాలి.ఏదో మొక్కుబడిగా సమావేశాలు, లక్ష్యాలు అంటే కుదరదు. ప్రోగ్రెస్ ఉండాలి. ఎక్కడైనా త్రాగునీటి సమస్యలను తక్షణమే సమస్యను పరిష్కరించండి. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా ఉద్యోగులకు ఒకటో తారిఖున జీతాలు అందుతున్నాయి.



ఉద్యోగులకు గతంలో ఒకటో తేదీ నుంచి చివరి తేదీ వరకు ఇచ్చేవారు. మనమందరం సమిష్టిగా కృషి చేసి వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి. మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్థానిక శాసనసభ్యుల దృష్టికి తీసుకురండి. పరిష్కారానికి అందరం కలిసి పనిచేద్దాం. వ్యవసాయ రంగానికి గతంలో లాగానే ఇప్పుడు కూడా కరంటు సరఫరా చేస్తున్నారు. కానీ గతంలో కంటే ఇప్పుడు తక్కువ సమయం కరంటు ఇస్తున్నారు అనే ప్రచారం జరుగుతుంది. ఈ అబద్ధాల ప్రచారాన్ని ఆపాలి.రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం ఉన్న జిల్లా వికారాబాద్. విద్యుత్ సరఫరా మెరుగుదలకు ఎన్ని ట్రాన్స్ఫార్మర్లు, సబ్ స్టేషన్లు కావాలన్నా మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. జిల్లాలో టూరిజం రంగం అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనంతగిరిలో పర్యటించినప్పుడు ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనంతగిరి ప్రాంతాన్ని ప్రవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ప్రయత్నాలు జరిగాయి.రూ. 400 కోట్లతో అనంతగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. భోజన విరామం తరువాత తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు -2024, ముసాయిదా బిల్లుపై అవగాహన కార్యక్రమం. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్డీవోలు లు, మండల తాహశీల్దార్లు, ఎంపీడీవోలు రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించండి...

### -ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన రామగుండం ఎమ్మెల్యే.....

### -సానుకూలంగా స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ....

### -ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం ఆగస్టు 23 జనం రిపోర్టర్ : కోల్ బెల్ట్ ప్రాంతమైన రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాద పూర్వకంగా కలిసి రామ గుండం ప్రాంతంలోని వైద్య సేవలపై చర్చ జరిపారు. అలాగే ఈ ప్రాంతంలో చాలావరకు బీద ప్రజలు ఉన్నారని వారికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే గోదావరిఖని ఆస్పత్రిలో కాతల్యాబ్ దయోగ్న స్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచాలని మరింత సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అలాగే డాక్టర్ల సంఖ్య పెంచి సిబ్బంది కొరత లేకుండా చూడాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు. దీనికిగాను దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ



వేటపాలెం, ఆగస్టు 23 జనం రిపోర్టర్ : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చల్లారెడ్డి పాలెం పంచాయితీ చేనేతపురి గ్రామం ఎంపీయుపి స్కూల్ ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ చేపట్టారు. శుక్రవారం చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలతో మమేకమై మాట్లాడారు. చీరాలలోని అన్నా క్యాంటీన్ నిర్వహణకు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుమేరకు 1,05,580/- రూపాయల చెక్కును తెలుగుదేశం నాయకులు దొగిపర్తి బాలకృష్ణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వీరిలో పత్తి ముత్తు కుమరన్ 50,116/-, సరళా దేవి వైఫ్ ఆఫ్ పాతినేని సుధాకర్ 25,116/-, దొగిపర్తి బాలకృష్ణ 10,116/-, చల్లారెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణచంద్రరావు 10,116/-, బుర్ల సాంబశివరావు 10,116/- ఉన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికై గ్రామసభలు

## -రాజవొమ్మంగి పంచాయితీ గ్రామసభలో పలు సమస్యలపై అర్జీలు
## -సానుకూలంగా స్పందించిన అధికారులు ప్రజాప్రతినిధులు



రాజవొమ్మంగి, **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ప్రజా సమస్యలపై గ్రామసభలు నిర్వహించడం ఎంతైనా అవసరమని రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణీ ఎంపిటిసి పెద్దిరాజు అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని 19 పంచాయతీల్లో ఉన్నతాధికారులు కార్యదర్శులు సర్పంచ్లు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు తదితరులు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా రాజవొమ్మంగి పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలతో పాటు పంచాయతీ పరిధిలోని డ్రైనేజీ రోడ్లు కరెంట్ శ్మశాన వాటిక పుంత రోడ్లు సిసి రోడ్లు బిటి రోడ్లు లింకు రోడ్లు తదితర అంశాలపై ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించారు ఈ సందర్భంగా రాజవొమ్మంగి పంచాయతీ గ్రామ సభ ప్రధాన అధికారి తహశీల్దార్ కె సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ సభలు సారాంశాన్ని వివరించారు సర్పంచ్ గొల్లపూడి రమణీ మాట్లాడుతూ పంచాయితీకి సంబంధించిన అభివృద్ధి పనులుపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు సాధ్యమైనంత వరకు సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 46 రకాల పనులు అనుసంధానం చేసారని తెలియజేస్తూ దీని ద్వారా పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు గ్రామంలో ప్రధాన సమస్యలు సత్వరం కావాల్సిన అభివృద్ధి పనులు డ్రైనేజీ కరెంట్ స్తంభాల మార్పు శ్మశాన వాటిక పుంత రోడ్లు సిసి రోడ్లు బిటి రోడ్లు లింకు రోడ్లు తదితర వాటి వివరాలను ఉన్నతాధికారులకు తెలిపారు వ్యవసాయ రంగం పనులను ఎన్ ఆర్ ఈ జి ఎస్ కు అనుసంధానం చేయాలని కోరారు ముప్పన కేశవ్ చీడిపల్లి అప్పారావు మాట్లాడుతూ పశువులను సంబంధిత యాజమానులు విచ్చలవిడిగా పశువులను వదిలేయడంతో పంట పొలాలను పాడుచేస్తూ, ప్రధాన రోడ్లపై తిష్టవేస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని,రోడ్డుపై కుక్కల సంచారం అధికంగా ఉండటంతో స్థానిక ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారన్నారు కుక్కలు కరిస్తే పిహెచ్సీ వెళితే వేక్షినేషన్ ఉండటం లేదని తెలిపారు వయ్యాడ నుంచి పోతురాజులు గుడి వరకు సగం రోడ్డు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసారని మిగిలిన రోడ్డుని కూడా పూర్తి చేయాలని కోరారు అనంతరం స్థానిక సర్పంచ్ రమణీ కార్యదర్శి మల్లేశ్వరరావు కు ప్రజా సమస్యల వినతులు తీసుకొన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె సత్యనారాయణ ,సర్పంచ్ గొల్లపూడి రమణీ,వైస్ ఎంపిపి చప్పా చంద్ర రాణి,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,రాజవొమ్మంగి మండల జనసేన పార్టీ కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు,ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, కనిగిరి దుర్గా ప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, చీడిపల్లి అప్పారావు,నక్కా రాజు,ముప్పన మోహన్,జెట్టి మధు శేఖర్,మరిచర్ల శ్రీనివాస్,చెక్కా లోవరాజు,పెద్దాడ రాజు,అద్దేపల్లి చిన్నారావు,వజ్రపు అప్పారావు, అద్దేపల్లి శివ,సుంకర ప్రసాద్, ప్రజా ప్రతినిధులు ,సచివాలయం సిబ్బంది,ఉపాధి హామీ పథకం అధికారులు,పోలీసు సిబ్బంది, ఎఎన్ఎంలు,అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ ప్రజలు ,మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మహాత్మా గాంధీజాతీయ ఉపాధి హామీ పథకంగ్రామసభ



ఎటపాక **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** అల్లూరిసీతారామరాజు జిల్లాఎటపాక మండలం కృష్ణవరం గ్రామపంచాయతీ పరిధిలోని 23.08.2024 నా 2024.2025 మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ గ్రామ సభ పెట్టడం జరిగింది ఈ యొక్క గ్రామసభలో గ్రామపంచాయతీకి సంబంధించిన సమస్యల పైన సీసీ రోడ్స్. ఆర్ అండ్ బి రోడ్స్.ఉపాధి హామీ మట్టి రోడ్స్ .డ్రైనేజీలు. కాల్ ఓట్లు. మినీ ట్రాన్స్ఫారాలు. వాటర్ టెంక్స్. అలుగు ఆగు కుడికాలువ మరమ్మతులు. పశు సంరక్షణ షేడ్స్. రైతులకు ఉపాధి హామీ కొత్త పనులు. లైబ్రరీ.కమ్యూనిటీ హాల్ వివిధ అంశాలపై ఈ యొక్క గ్రామ సభ ప్రజా అభిప్రాయం తెలుసుకొని సర్పంచ్ కురసం. కృష్ణ ద్వారా తీర్మానం చేయడం జరిగింది ఈ సభకి ముఖ్య అతిథిగా గౌరవ ఎంపీటీసీ గారు కంటే రాజు. వార్డ్ మెంబర్స్ మరియు కార్యదర్శి. స్వాతి దేవి హౌసింగ్ ఏఈ గారు ఇన్చార్జిగా పనిచేస్తున్న ఎఫ్ ఏ పి.వెంకమ్మ గారు ఏఎన్ఎం ఆదిలక్ష్మి గారు సచివాలయం స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది



## మాజీ హెూంగార్డు మాటూరి విజయ్ కుమార్ హత్య కేసులో రౌడీ షీటర్ అరెస్టు...



రామగుండం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన మాజీ హెూంగార్డు మాటూరి విజయ్ కుమార్ హత్య కేసులో రౌడీ షీటర్ పులిపాక శ్రీకాంత్ ను 48 గంటల్లో పట్టుకుని, అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ గజ్జి కృష్ణ వివరాలను వెల్లడించారు. కొలనూరు గ్రామానికి చెందిన మాజీ హెూంగార్డు మాటూరి విజయ్ కుమార్ కు గోదావరిఖనికి చెందిన రౌడీషీటర్ పులిపాక శ్రీకాంత్ కు గొడవ జరిగి, ఒకరినొకరు నెట్టు కోవడంతో మాజీ హెూంగార్డు మాటూరు విజయ్ కుమార్ సైడ్ డ్రైనేజీలో పడగా, వెంటనే రౌడీషీటర్ పులిపాక శ్రీకాంత్ తన వద్దనున్న కత్తితో విజయ్ కుమార్ కడుపులో పొడవడంతో విజయ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. రౌడీ షీటర్ పులిపాక శ్రీకాంత్ కు గతంలో నేర చరిత్ర ఉందని ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. హత్య జరిగిన 48 గంటల్లో నిందితుడు పులిపాక శ్రీకాంత్ కొరకు గాలింపు చర్యలు చేపట్టగా, గోదావరిఖని లో నిందితున్ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏసీపీ గజ్జి కృష్ణ స్పష్టం చేశారు. కాగా హత్య జరిగి 48 గంటల్లోనే హత్యను చేదించి నిందితుడిని పట్టుకున్న సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐలు అశోక్ రెడ్డి, శ్రావణ్ కుమార్, ఓంకార్ యాదవ్ తో పాటు పోలీస్ సిబ్బందిని ఏసీపీ గజ్జి కృష్ణ అభినందించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ హత్య నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ గజ్జి కృష్ణ హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామసభలు



నందలూరు, **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. పాటూరు లో ఈవో పి ఆర్ డి సతీష్ కుమార్, సర్పంచ్ అక్కిరెడ్డి స్వరూప, నాగిరెడ్డి పల్లెలో ఏవో ప్రకాష్, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, నందలూరులో ఏపీఓ ఢిల్లీ బాబు, సర్పంచ్ మోడపోతుల సుభాషిని, ఆడపూరులో ఎంఈఓ నాగయ్య, సర్పంచ్ చైతన్య భారతి, నల్ల తిమ్మయ్య గారి పల్లెలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, సర్పంచ్ గీతాల శిరీష, లేబాకలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సునీత, లంకాయగారి వెంకట నరసయ్య, టీవీ పురంలో డి టి మోహనకృష్ణ,సర్పంచ్ లక్ష్మీదేవి, టంగుటూరులో పంచాయితీ రాజ్ ఏ ఈ రవిశంకర్, సర్పంచ్ మైనుద్దీన్, మదన మోహనపురంలో హౌసింగ్ ఏఈ పవన్ కళ్యాణ్, సర్పంచ్ చుక్కానిర్మల, నూకినేని పల్లెలో ఎంపీడీవో సౌభాగ్యమ్మ, పొత్తపి ల్లో అగ్రికల్చర్ ఆఫీసర్ మల్లికార్జున, సర్పంచ్ విజయకుమార్, వైసీపల్లెలో ఏపిఎం వసుంధర, సర్పంచ్ మేడా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఆయా పంచాయితీలలో ముఖ్యంగా త్రాగునీరు, సిమెంటు రోడ్లు, మురుగు కాలవలు, గోకులాలు, ఉద్యాన పంటల అభివృద్ధి, ఇతర అభివృద్ధి పనులపై వినతుల స్వీకరించి ఆమోదించారు. ఆయా గ్రామసభలలో ఆయా ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి



నార్పల **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ సుప్రియ అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యక్రమంపై గ్రామసభను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణ పంచాయతీల నిర్మాణం సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ కార్యక్రమం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, ఉపాధి హామీ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు, ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి



నార్పల **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామసభలో జనసేన నాయకులు గంజికుంట రామకృష్ణ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా జనసేన నాయకులు పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సభలో వినతి పత్రాన్ని మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపీడీవో దివాకర్ కు అందించారు. మండల కేంద్రంలోని నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, కూతలేరు సుందరీకరణ, రోడ్లకి ఇరువైపులా మొక్కల పెంపకం, మండల కేంద్రంలో డ్రైనేజీల్లోని మురికి నీరు కూతలేరు వంకలో చేరకుండా నివారించడం, పంట పొలాలకు రోడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో కట్టుదిట్టంగా అమలు చేయాలని పలు కార్యక్రమాలపై వినతి పత్రాన్ని అందించారు. జనసేన నాయకులు తుపాకుల భాస్కర్, రామయ్య, వినోదం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజశేఖర్ రెడ్డికి ఘనంగా సన్మానం
### బలహీనవర్గాల పక్షపాతి రాజశేఖర్ రెడ్డి



నార్పల **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** ఏపీ ఎంఆర్పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎస్సై రాజశేఖర్ రెడ్డి కి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీనుగా రామాంజనేయులు మాట్లాడుతూ.. ఎస్సై రాజశేఖర్ రెడ్డి బలహీనవర్గాల పక్షపాతిగా పనిచేశారని కొనియాడారు. పేదలు దళితులకు న్యాయం చేయాలని తపన కలిగిన వ్యక్తి రాజశేఖరరెడ్డి అని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గడ్డంనాగేపల్లి హనుమంతు, గొల్లపల్లి వీరప్ప, గూగూడు సాయి, గడ్డంనాగేపల్లి చంద్ర, కేశేపల్లి రాజు, ప్రసాద్, నార్పల మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి



నార్పల **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో అధికారులు శుక్రవారం గ్రామసభ ను నిర్వహించారు. ఈ గ్రామ సభలో అధికారులకు సిపిఐ నాయకులు, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పలు అంశాలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ చట్టంలో ఉన్న నిబంధనల మేరకు కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు. కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా నివారించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని రైతు పనులకు అనుసంధానాన్ని కలిగించి రైతులకు ప్రయోజనం కలిగించాలన్నారు. చట్టం మేరకు పని దినాలను, వేతనాలను అందించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలను అందించడానికి అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, నారాయణప్ప, పెద్ద పెద్దయ్య, సుధాకర తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ....



రామగుండం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** సెప్టెంబర్ ఒకటి, రెండు తేదీలలో ఎనిమిదవ జాతీయ మహాసభ విజయవంతం చేయాలని స్థానిక గౌతమీ గెస్ట్ హౌస్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్ హాజరై మాట్లాడుతూ. పూణేలో జరిగే జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ప్రతి కార్మికుడికి 26 వేల 500 రూపాయల వేతన ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి లచ్చన్న ,బి రామ్ చందర్ , ఈ ముత్తయ్య ,సంపత్, శ్రీనివాస్ ,హరీష్, రాజేందర్, కే సుజాత ,నిర్మల, లక్ష్మి, పోతుల. విజయ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కారం కొరకు దరఖాస్తుల ఆహ్వానం....
### -జిల్లా సంక్షేమ అధికారి, రౌఫ్ ఖాన్...



రామగుండం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** మహిళా ,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం తరపున ఇవ్వనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు మహిళా, శిశు, వికలాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ పెద్దపల్లి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 లో భాగంగా అందించనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు 31.ఆగస్టు.2024వ. తేదీ లోగా ఆన్ లైనులో దరఖాస్తు చేసుకోవాలని ,6 నుండి 18 ఏళ్ల లోపు బాలబాలికలు వివిధ రంగాలలో అనగా, ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు , సంస్కృతి, సైన్స్, టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, వారు తమ దరఖాస్తులను ఆగష్టు 31, 2024 లోపు ఆన్ లైన్లో వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియపరచడమైనది. ఇతర వివరాలకు 9032427241 నంబర్ ని సంప్రదించాలని పేర్కొన్నారు.

## రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందొద్దు
### -లక్ష కూడా పూర్తిస్థాయిలో మాఫీ చేయని బీఆర్ఎస్ నేతలు రెండు లక్షల రుణమాఫీ పై మాట్లాడడం విడ్డూరం
### -మాఫీ జరగని రైతులు మీ వ్యవసాయ అధికారులను,బ్యాంకర్లను సంప్రదించండి
### -డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



చొప్పదండి,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :**లక్ష రూపాయలు కూడా పూర్తిస్థాయిలో అందరి రైతులకు మాఫీ చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు ఆ పార్టీ నేతలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన అతి తక్కువ సమయంలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న తరుణంలో ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....మండలంలోని చాలామంది రైతులకు రుణమాఫీ జరిగిందని తిరిగి రైతులు మళ్లీ కొత్త రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. మిగతా వారికి కొన్ని సాంకేతికమైన మరియు వారి వారి వ్యక్తిగత కారణలచే రుణమాఫీ జరగలేదని అన్నారు. మాఫీ కానీ రైతుల నుండి తిరిగి అప్లికేషన్స్ స్వీకరించి త్వరలో వారికి కూడా రుణమాఫీ జరుగుతుంది కావున రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తెలంగాణలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఒక లక్ష రూపాయలు చేస్తానని చెప్పి చెయ్యలేదు.ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు మాట్లాడుతున్నారని పద్మాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మెన్ మునిగాల రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే ఆశోక్, నాయకులు పెరుమాండ్ల మానస- గంగయ్య గౌడ్, జిల్లా బి.సి సెల్ జనరల్ సెక్రటరీ గుర్రం రమేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది రాజేందర్,మాజీ ఎంపిపి వల్లాల కృష్ణా హరి, మల్లీశ్వరి, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న,ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రటరీ నల్లాల అఖిల్, మండల అధ్యక్షుడు తాండ్ర వేణుగోపాల్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోస్కుల కొమురెల్లి, శ్రీనివాస్, స్వామి, నరేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కనుమల్ల రాజశేఖర్, సీనియర్ నాయకులు మావురపు రాములు, గంగరాం, మచ్చ రమేష్, నెరుమట్ల మల్లేశం, సోమిడి శ్రీను, టోని, సంపత్, మొగిలి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సభలో మహిళలకు, మహిళా సాదికారత పై అవగాహన...
### మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి...



రామగుండం **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపూర్ గ్రామ శ్రీ వినాయక గ్రామ సమైక్య సంఘ మహా సభ లో పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్య కారమంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం, జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత, స్వప్న, ఫైనాన్స్ లిట్రాసి, సంధ్య రాణి మాట్లాడుతూ.రోజు రోజుకు ఆడపిల్లల సంఖ్య తగ్గి పోతుందని, అడపిల్లలకు,మహిళలకు భద్రత లేదు, కాబట్టి ఆడపిల్లల తలి దండ్రులు పిల్లలని జాగ్రత గా చూడలని, వారికి గుడ్ టచ్,బ్యాడ్ టచ్ తెలిసి ఉండలని, అన్నరు,పిల్లల కోసం ప్రత్యేక మైన పొక్ సో చట్టం, ఉన్నదని, దీని గురించి అందరికీ ఆవగాహన కలిగి ఉండలన్నారు, ఆడపిల్లల పట్ల వివక్షత చూప వద్దని,అడపిల్లలని, చదివిస్తే వారు మంచి ఉన్నత స్తాయిలో ఉంటారాని, ఎవరైన భ్రూణ హత్యలకు పాల్పడిన, వాటికి,ప్రలోబ పెట్టిన పి సి .పి. ఎన్. డి. టి చట్టం ప్రకారం మూడు సంవత్సరాల జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన వంటి చట్టపరమైన శిక్షలు ఉంటాయని వివరించారు .అలగే అత్యవసర వేలల్లో ఉపయోగపడె హెల్ప్ లైన్ నంబర్లు 181,1098, సినీయర్ సిటిజన్ 14567, దివ్యాంగులకు 155326 ల గురించి తెలిపారు, మహిళలకు, రుతు క్రమ ఆరోగ్యం, పరిశుభ్రత, మెన్స్ట్రాల్ కప్ ఉపయోగం, వాడకం గురించి వివరించారు, మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద వహించాలని,అన్నరు , అనంతరం కేంద్ర రాష్ట్ర పథకాల గురించి,ప్రమాద బీమాల గురించి వివరించారు. ఈ కార్య క్రమం లో సి .సి :క్రిష్ణ, సి .ఎ: పద్మ,ప్రెసిడెంట్: మాధవి,మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి...



రామగుండం ఆగస్టు 23 జనం రిపోర్టర్ : ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఈ మేరకు భారీ ఎత్తున మహిళలు, ముత్తయిదువాలు వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.రామగుండం నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో తుల తూగాలని వేడుకున్నారు.

## డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ జితేందర్ ని కలిసిన జర్నలిస్టులు



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** నిన్న కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్ట్ లపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు.

## మహిళల సమస్యల పరిష్కారానికే శుక్రవారం సభ
### -ఆరోగ్యంపట్ల మహిళలు శ్రద్ధతీసుకోవాలి...
### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చొప్పదండి,**ఆగస్టు 23 జనం రిపోర్టర్ :** మహిళల సమస్యల పరిష్కారానికి జిల్లాలో శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మహిళలంతా ఈ కార్యక్రమాన్ని చక్కగా వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో జరిగిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో పాటు ఇతరత్రా సమస్యలు ఏవి ఉన్నా ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే శుక్రవారం సభకు హాజరై వాటిని చర్చించుకొని పరిష్కరిం చుకోవాలని సూచించారు. సమస్యలను లోలోపల ఉంచుకొని మానసికంగా కృంగిపోవద్దని, వాటికి శుక్రవారం సభలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మహిళలు పోషకాహారం తీసుకోవాలని, రక్తహీనత బారిన పడవద్దని పేర్కొన్నారు. బలవర్ధకమైన ఆహారం తీసుకుంటూనే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. అనారోగ్యం బారిన పడితే ఆ ఇల్లు, సమాజం అదే రీతిన ఉంటుందని చెప్పారు. ప్రతి శుక్రవారం శుక్రవారం సభకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యాధికారులు, ఇతర మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతున్నారని తెలిపారు. వీరి దృష్టికి మహిళలు ఏ సమస్య ఉన్నా తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులను వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. చిన్నారులకు జిల్లా కలెక్టర్ అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న చేయించారు. అలాగే గర్భిణీలకు సీమంతం చేశారు. అనంతరం గుమ్లాపూర్ లోని పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు తదితర సమస్యలు పలు అంశాలపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు కనుక్కున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతోనూ మాట్లాడారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. రోగులు ఎంతమంది వస్తున్నారు.. వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతి రావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మెడికల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సన,తహసీల్దార్ పి. నవీన్ ఎంపీ డి వో వేణు గోపాల్ సి.డి.పి. వో కస్తూరి, ఎ సి డి పి వో నర్సింగా రాణి, ఎంపీ వో రాజ గోపాల్ రెడ్డి, గ్రామపంచాయతీస్పెసల్ ఆఫీసర్ ఎన్. వంశీకృష్ణ, ఐ కె పి ఎ పి ఎం నర్మదా,ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి,పి.ఎచ్.సి వైద్య అధికారి సంకీర్తన ,పంచాయతీ సెక్రటరీ అభినవ్,పోషన్ అభియాన్ సిబ్బంది, సఖి, చైల్డ్ లైన్, ఐ సి పి ఎస్ హబ్,వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ మహిళలు,గర్భిణీలు, పిల్లలు హాజరయ్యారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com